VIII

I

18th November, 1963

(Monday)

27th Kartik, 1885 S E

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

—— o ——

Official Report

—— o ——

CONTENTS.

al Answers to Questions 1–40

ituary Condolence Resolution

re Demise of Sri Chennupati Ramakotiah, M L A (Adopted) 41–46

lling attention to a matter of urgent public importance

re Non-payment of Salaries to teachers of Sarabhayya Hindu High School, Sattenapalli and S D M Oriental Middle School, Vijayawada 46–48

vernment Bills

The Andhra Pradesh Book Production Corporation Bill, 1963 (Leave to introduce granted) 48–49

The Andhra Pradesh Gift Goods (Unlawful Possession) Bill, 1963 (Leave to introduce granted) 49

The Andhra Pradesh Medical Practitioners Registration Bill, 1963 (Leave to introduce granted) 49–50

The Andhra Pradesh Corneal Grafting Bill, 1963 (Referred to the Regional Committee) 50–51

The Andhra Pradesh Prevention of Couching Bill, 1963 (as Reported by the Regional Committee) —Passed 51–64

The Epidemic Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1963, (as reported by the Regional Committee) —Passed 65–66

The Andhra Pradesh Pathology and Anatomy (Extension and Amendment) Bill, 1963 (As Reported by the Regional Committee) —Passed 67–71

The Andhra Pradesh Nurses and Midwives (Extension and Amendment) Bill, 1963 (As Reported by the Regional Committee) —Passed 71–83

The Andhra Pradesh Leprosy (Extention and Amendment) Bill, 1963 (As Reported by the Regional Committee) —Passed 83–93

[illegible] PRESS, Hyderabad,

For the Director, Government Press, Hyderabad [illegible]

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

OFFICIAL REPORT

Fifth day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 18th November, 1963

The House met at Three of the Clock

(*Mr Speaker in the Chair*)

ORAL ANSWERS TO QUESTIONS

Compensation to the Inamdars

101—

*981 (3708) *Q —Sri A Ramachandra Reddy* (*Bhongir*) - Will the hon Minister for Revenue be pleased to state —

(a) whether any compensation has been paid or intended to be paid to the Inamdars by the Government consequent on the passing of the Inam Abolition Act; and

(b) the amount of land revenue being paid by the Inamdars under "Madde Amanath" (Deposit account)?

(*The Minister for Law and Information deputised the Minister for Revenue and answered the questions*)

The Minister for Law and Information (*Sri P V Narasimha Rao*) —

(a) No, Sir. The whole matter is under the consideration of Government

(b) Regarding the amount of land revenue being paid by inamdars under Madde Amanath, the figures are not readily available at the moment

శ్రీ ఎ రామచంద్రా రెడ్డి —అధ్యక్షా! ఈనాందారుల చట్టంలో ఈనాం హక్కులు గుర్తింపబడ్డవి అవి అమలులోకి కూడా వచ్చినవి. కాని ఈనాం భూములు చేస్తున్న కౌలుదార్ల హక్కులు చట్టంలో గుర్తింపబడినప్పటికి, అమలులోకిరాలేదు వాటిని అమలులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి?

శ్రీ పి వి నరసింహారావు —త్వరలోనే ఇప్పుడు ఒక చట్టం రాబోతున్నది అది final stage లో ఉంది Planning Commission వారు కొన్ని సూచనలు చేశారు వాటి నన్నింటిని గమనించి ఒక బిల్లు finalise చేయబడుతోంది అది చాలా తొందరలో ప్రవేశపెట్టబడుతుంది

Sri Ramachandra Rao Deshpande (Narayankhed) — When we have already got Inam Abolition Act of 1955, what is the reason for fresh legislation and for what purpose?

Sri P V Narasimha Rao —I have just submitted that the Planning Commission has raised certain objections in the light of which the whole matter is being reconsidered In a very short time, the Bill will be ready

Sri S Vemayya (Buchireddipalem) —May I know the main objections that have been raised by the Planning Commission and the salient features thereof under consideration of the Government?

Sri P V Narasimha Rao —That is a matter of detail, Sir, and I will have to relate the whole Bill The provisions of the Bill are not with me at the moment The information I have is that when the Bill was sent for President's assent the Planning Commission made certain suggestions which involve major amendments in the existing Act. Therefore, they are being considered

శ్రీ కె ఎల్ నరసింహారావు (యెల్లెందు) — ఈనాం abolition Act వల్ల రైతులకు ఏమి position వచ్చింది వారు భూమిశిస్తు చెల్లిస్తున్నారు

కాని ఈనాందార్లకు ఏమీ ముట్టడంలేదు గత 5, 6 సంవత్సరాలుగా అట్లాగే నడుస్తున్నది అందుకై ఈనాందార్లకు తాత్కాలిక సహాయంగానైనా ప్రభుత్వం ఏమైనా ఇవ్వడానికి పూనుకుంటుందా?

శ్రీ పి వి నరసింహారావు —తాత్కాలికమైనటువంటి ఏ సహాయంకూడా ఇప్పుడు అవసరంలేదు తొందరలోనే బిల్లు వస్తున్నది కాబట్టి–retrospective effect గా వారికి ఎంత మొత్తం వస్తుందో అంతా ఒక్కసారే ఇవ్వవచ్చును

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —అధ్యక్షా! హైదరాబాద్ ప్రభుత్వం ఉన్నప్పుడే దాదాపు 7 సంవత్సరాల క్రితమే ఇది చేయబడ్డది ఈ 7 సంవత్సరాలలో Planning Commission ఏమైనా ఆక్షేపణ చేస్తే, ఈ 7 సంవత్సరాలలో ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు?

శ్రీ పి వి నరసింహారావు —Planning Commission వారితో చర్చలు జరపడంలో చాలా సమయం అయిపోయింది Land reforms గురించి మన దృక్పథంతో ఆలోచిస్తే Planning Commission వారు వేరే దృక్పథంతో ఆలోచించడం అనేది సభ్యులకు తెలియనిదికాదు, అందువల్లనే Protracted negotiations జరుగుతున్నాయి ఇప్పుడు ఒక stage కి వచ్చినవి బహుశా ఈ బిల్లు తొందరలోనే వస్తుందని అనుకొంటున్నాను

శ్రీ జి శాపవయ్య (నిడుమోలు) — ఇది Act ప్రకారంగా జరుగుతున్నప్పుడు ఎవరైనా అభ్యంతరం పెట్టవచ్చునా? ఇది ఒక Act కి లోబడి మన State Government చేస్తున్నదా? ఇది Act చేసినప్పుడు ఎందరికి అధికారం ఉంది?

Sri P V Narasimha Rao —Act చేసిన మాట నిజమే కాని దానిని మనమే Suspend చేశాం Certain provisions of the Act were suspended because the Planning Commission took objection, and they are now being considered There is nothing irregular about it

Sri Ramachandra Rao Deshpande —Sir, I would like to know whether the process of inam abolition in the Andhra area is complete?

Sri P V Narasimha Rao —A separate question about Andhra may be asked I have no information at the moment

శ్రీ టి బాలకృష్ణయ్య (సత్యవేడు) — అధ్యక్షా! ఈనాం Abolition Act క్రింద ఈనాందార్లకు compensation క్రింద ఎంత డబ్బు ఇవ్వవలసి ఉంటుంది తరువాత interim payments ఏమైనా చెసి ఉన్నారా? వాటిని గురించి తెలుప గోరుతాను.

Sri P V Narasimha Rao —The hon Member obviously is referring to the Inam Abolition Act of Andhra, which has nothing to do with the present question This is about Telangana

Sri T Balakrishna —I am referring to the present Inam Abolition Act of Telangana

Sri P V Narasimha Rao —I have already answered that certain provisions of the Act have been kept in suspension and *de novo* consideration is being done The hon Member, Sri Narasimha Rao has already pointed out that the inamdars have not been paid anything so far But they will be paid with retrospective effect when all these matters are finalized

శ్రీ కె రామచంద్రా రెడ్డి (రామన్నపేట) — Planning Commission కు తెలిపి ఎంతకాలం అయింది? అప్పటినుంచి ఇది ఎందుకు అమలులోకి తీసుకు రాలేదు?

శ్రీ పి వి నరసింహారావు —Planning Commission వారు 1955-56 ప్రాంతములో కొన్ని objections చేశారు అప్పటినుంచి చర్చలు కూడా జరుగుతున్నాయి ఇప్పుడు అది ఒక stage కి వచ్చినదని మనవి చేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — 1955 నుంచి చర్చలు జరుగుతున్నాయి అన్నారు వాళ్ళ దగ్గర మనం భూములు తీసుకొన్నాం వాళ్ళకి కొంత అయినా Rehabilitation క్రింద ఇవ్వకపోతే వాళ్లు 10 సంవత్సరాలు ఎట్లా బ్రతుకుతారు? వాళ్ళకు ఇవ్వవలసిన దానిలో 10% కాని 5% కాని కొంత అయినా advance గా pay చేస్తే, తర్వాత దానిని గురించి ఆలోచించుకోవచ్చు అది ఏమైనా ఆలోచించారా లేక అది కూడా ఎప్పుడో ఆలోచిస్తానంటారా?

శ్రీ పి. వి నరసింహారావు —బిల్లు ఇప్పుడు దాదాపుగా final stage లో ఉంది. తొందరగా వచ్చే పరిస్థితులలో ఇవి ఏమీ అవసరం లేదు చాలా దీర్ఘకాలం

పట్టే స్థితి ఉంటే, గోపాలకృష్ణయ్యగారు చేసిన సూచనను గురించి ఆలోచించడానికి అభ్యంతరం లేదు

శ్రీ జి రామారావు (గుడివాడ) — సుమారుగా ఎంత compensation ఇవ్వవలసి ఉంటుంది?

శ్రీ పి వి నరసింహారావు —Compensation గురించి ఇంకా work out చేయలేదు ఏ లెక్కన మనం compensation ఇవ్వాలి అనేదానిని గురించి ఆలోచనలు జరుగుతున్నాయి It is impossible to say how much it is going to cost

శ్రీ డి వెంకయ్య (మధిర) — అధ్యక్షా! మంత్రిగారు కొంతకాలమో-దీర్ఘకాలమో పట్టవచ్చు అంటున్నారు చాలా ఏండ్లు అంటే కష్టం అవుతుంది అందుచేత ఒక్క సంవత్సరమో లేక 2 లేక 3 సంవత్సరాలో ఎంతకాలమో తెల విస్తారా ?

Sri P V Narasimha Rao –That is impossible to specify

Sri Ramachandar Rao Deshpande -What is the possession of inam lands at present? From the date of vesting when the Act was passed in 1955, were the inam lands in the name of the Government or in the name of inamdars or tenants?

Sri P V Narasimha Rao –The status quo continues

Sri Ramachandra Rao Deshpande –I do not understand what the term 'status quo' means Will the hon Minister explain clearly?

Sri P V Narasimha Rao – When the Act was passed certain objections were raised by the Planning Commission Certain provisions of the Act were suspended and whatever position obtained on that date when these provisions were suspended, continues even today

Sri T K R Sarma (Kurnool) –Under the powers of the Planning Commission, can it interfere with the laws that have been passed by this House? And whether the objections that have been raised by the Planning Commission are such as to suspend the provisions of the Act? What

is the actual relationship between the Planning Commission and this legislative body?

Sri P V Narasimha Rao—The suggestions given by the Planning Commission were considered by our own Government and in the light of certain policies laid down by the Planning Commission which we would like to uniformly follow throughout India, we took a decision to suspend certain provisions It is not forced on us by the Planning Commission

Validity of Sales effected without obtaining permission under Tenancy Act of Telangana area

102—

* 1021(4347) Q *Sri A Venkateswa Rao(Narasampet)*—Will the hon Minister for Revenue be pleased to state

(*a*) Whether the Government propose to introduce a legislation for validating all sales effected without obtaining permission under Sections 47 and 48 of Tenancy Act of Telangana area, and

(*b*) if so, when?

Sri P V Narasimha Rao —(a) and (b)

The matter is under the consideration of Government

శ్రీ ఎ వెంకటేశ్వరరావు – బిల్లు ప్రకటించారు ఆ resolutionని ఈ session లోనే పూర్తి చేస్తారా?

శ్రీ పి వి. నరసింహారావు –ఈ sessionలోనే పూర్తి చేయాలనే ఉద్దేశ్యం ఉంది అది ఇందులో include అయిందో లేదో నాకు తెలియదు

శ్రీ జె మల్లారెడ్డి (సుల్తానాబాదు) – అధ్యక్షా! హైదరాబాదు చట్టం 1950లో చేశారు. శాసనంకూడా చేసినాం ఈ 12 సంవత్సరాలనుంచి కొన్ని లక్షల Stamp registration-Governmentకి నష్టం అయింది దానిని ఇప్పుడు సవరించి నప్పుడు ఆ Stamp duty, Registration వచ్చేటట్లు చూస్తారా?

శ్రీ పి వి నరసింహారావు –ఆ provision ఇందులో పెట్టాం

శ్రీ కె ఎల్ నరసింహారావు –House leave తీసుకున్నాం బిల్లు circulate చేశారు మాకిచ్చిన agendaలో అదిలేదు అది ఈ session లో pass అయ్యేటట్లు చూస్తారో, ఇదివరలో తెలంగాణా రైతులకు ఏవైతే బాధలు పడుతున్నారో, అవి ఇంకా continue కాకుండా ప్రభుత్వంవారు ఏమైనా ఆలోచిస్తున్నారా?

Sri P V Narasimha Rao – We are anxious to see that the Bill is taken up for consideration and passed in this very sitting. But I for one cannot say whether it is going to be passed

Damage to some wards due to flood water in Visakhapatnam

103–

* 405–A (4583) Q *Sri B Sitrama Murthy* (*Put by Sri T K R Sarma*) –Will the hon Minister for Revenue be pleased to state

(a) whether it is a fact that damage is being caused usually in some wards in Visakhapatnam which are being submerged due to the flow of flood water into them ,

(b) if so, the names of the areas submerged and damage sustained due to the last floods ,

(c) whether the Government contemplate any permanent flood relief scheme to avert such damage , and

(d) if so, the stage at which it stands at present ?

Sri P V Narasimha Rao –(a) Yes, Sir

(b) During the floods of 1962, the Market ward (ward Nos 8, 9, 10 and 11), the Ganapuram ward (ward No 2) and Gadevari ward (ward No 3) were affected The estimated damage is Rs 25,745/–

(c) and (d) – There is no such proposal with the Government.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య –ఇళ్లు ఏమైనా నష్టపడ్డాయా?

Sri P V Narasimha Rao –Some houses of those wards collapsed while some others were partly damaged

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య -Compensation ఏమైనా ఇచ్చారా?

శ్రీ పి వి నరసింహారావు -లేదండి

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) - విశాఖపట్టణానికి వేక్ వాటర్స్ బెడద ఉన్నది పశ్చిమంగా హార్బర్ ఉంది పట్టణంనుంచి వచ్చిన నీరంతా అక్కడ stagnate అవుతుంది టైడల్ వేవ్ వచ్చినప్పుడు వర్షం పడినప్పుడు మునుగుతూ ఉంటుంది ఆ ముంపు నివారణకు పర్మనెంట్ స్కీము ఏదీ లేదని చెప్పారు పర్మనెంటు స్కీము విషయమై ఆలోచిస్తారా?

శ్రీ పి వి నరసింహారావు -మునిసిపాలిటీ వాళ్లు పర్మనెంటుస్కీము తయారు చేసినట్లయితే గవర్నమెంటుకూడా దానిని ఆలోచిస్తుంది

శ్రీ జి సి వెంకన్న -(ఉరవకొండ) మునిసిపాలిటీవాళ్ళు పర్మనెంటు స్కీము తయారుచేయుటకు ప్రభుత్వం ఒత్తిడి తీసుకువస్తుందా?

Sri P V Narasimha Rao -That is primary responsibility of the municipality and it is within the municipal area If the municipality comes with a scheme, the Government in the Municipal Administration Department will certainly consider it

శ్రీ ఎ సర్వేశ్వరరావు -వరదలు, తుపానులు వంటి ప్రమాదములు సంభవించినప్పుడు నష్టపడినవారికి యిదివరలో ఒక్కొక్కరికి రూ 30లు చొప్పున ప్రభుత్వం సహాయం చేస్తూండేవారు యీమధ్య ఆ జి ఓ ను రివైజ్ చేసి రూ 50 లు వరకు ఎక్కువచేశారు ఆవిధముగా పేదవారికి ప్రభుత్వం ఎంత యిచ్చినది తెలియజేస్తారా?

శ్రీ పి వి నరసింహారావు -ఆవివరాలు యిప్పుడు లేవు ప్రశ్నలో Contemplate any relief measure అని ఉన్నది దానినిగురించి చెప్పాను

శ్రీ పి బాలక్రిష్ణయ్య - వరదలవల్ల విశాఖపట్టణమే కాకుండా కోస్తా జిల్లాలలో అనేక ప్రాంతాలు నష్టపడుతూ వుంటాయి కాబట్టి నివారణోపాయాలు ప్రభుత్వం యోచిస్తున్నదా?

శ్రీ పి వి నరసింహారావు -మునిసిపల్ టౌన్సుకు సంబంధించినంతవరకు మునిసిపాలిటీవాళ్ళు ఏవైనా పథకాలు సిద్ధంచేసి గవర్నమెంటుకు పంపిస్తే ఆలోచించడానికి అవకాశం ఉంటుంది

శ్రీ కె శ్రీరామమూర్తి [కంతి] -ఇప్పుడు విశాఖపట్టణం వార్డులలోకి ఎక్కువగా నీరు రావడానికి కారణం మేఘాద్రిగడ్డ ఫ్లడ్ వాటర్స్ అనే విషయం ఒకటి తప్పితే మరొకటికాదని అనుకుంటాను నేను ఈ మేఘాద్రిగడ్డ ఫ్లడ్ వాటర్స్‌ను డైవర్టు చేయటానికి ప్రభుత్వం చర్యతీసుకున్నది కాబట్టి యిక ముందు ఆబాధ వుండదని ఆశించవచ్చా?

శ్రీ పి వి నరసింహారావు -కావచ్చు, అట్లా అయితే మంచిదే

Estimated loss of crops due to the hail-storm in Nellore District

104—

*1112 (4878) Q —*Sri S Vemayya* —Will the hon Minister for Revenue be pleased to state

(a) the estimated loss of crops due to the hail-storm in Nellore district in the last week of April, 1963, and

(b) the relief measures that have been taken in the matter?

Sri P V Narasimha Rao —(a) The estimated loss of crops due to the hail-storm in Nellore district in the last week of April 1963 is Rs 4,58,555/-

(b) Remission of assessment and water rate have been granted as per rules, and a sum of Rs 45,000/- (in addition to the usual allotment) has been placed at the disposal of the District Agriculture Officer, Nellore for grant of agricultural loans to the ryots affected by hail-storm

శ్రీ ఎల్ లక్ష్మణ్ దాస్ (పాతపట్నం) — పంటలు నష్టపడినప్పుడు ఎంత నష్టం జరిగిందో తెలియజేసే ఎస్టిమేటు రెవెన్యూ డిపార్టుమెంటు తయారు చెస్తుందా?

శ్రీ పి వి నరసింహారావు —రెవెన్యూ డిపార్టుమెంటు తయారు చేస్తుంది

Sri S Vemayya —May I know, Sir, the names of the villages and the extent that has been affected?

Sri P V Narasimha Rao (Atmakur) —Ac 946-32 cents of paddy crop and Ac 48-00 of vegetables and mangoes are affected, Bandarupalli and Ganguluvari-

cheruvupalli In one, yield affected is about 50 per cent in about 140 acres of paddy crop and in the second 140 acres of paddy crop is affected, Seethampuram Ac 218-00 paddy crop is affected, Mareramreddipalle Ac 58-00 paddy crop is affected, Marrepudi 100 acres short-term paddy crop is affected The total estimated loss is Rs 4,58,555

శ్రీ ఎల్ లక్ష్మణ్ దాస్ —పంట ఎంత నష్టమయిందో రెవెన్యూ డిపార్టుమెంటు వారు చూడకుండా నే లెక్కలు తయారుచెస్తున్నారు వారికి Practical knowledge వుండదు కాబట్టి యీ పనిలో అనుభవం ఉన్న అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు ఎట్టి మేట్లు తయారు చేసేట్లు చూస్తారా ?

శ్రీ పి వి నరసింహారావు —రెవెన్యూ డిపార్టుమెంటువారికి పంటలో ఎంత నష్టం వచ్చింది తెలియదు అనే విషయాన్ని నేను అంగీకరించలేకపోతున్నాను In this case, an amount of Rs 45,000 has been placed at the disposal of the District Agricultural Officer But the estimate of loss is done by the Revenue Department

శ్రీ కె రామయ్య చౌదరి (నందిపాడు) — నష్టపడిన గ్రామాలకు శిస్తు రెమిషన్ యివ్వవలెన నే కాకుండా లోన్స్ వగైరా సహాయం చెస్తున్నారా ?

శ్రీ పి వి నరసింహారావు —శిస్తు రెమిషన్ యిచ్చారు As I have already said, remission of assessment and water rate have been granted as per rules, and a sum of Rs 45,000 has been placed at the disposal of the District Agricultural Officer, Nellore

శ్రీ యం పిచ్చయ్య (పాయకరావుపేట) — వడగళ్ళ వర్షం ఒక్క నెల్లూరు జల్లాలో నే కాక రాష్ట్రంలోని కొన్ని యితర ప్రాంతాలలో కూడా కురవడం జరిగింది ఇందుమూలంగా జరిగిన నష్టాన్ని గురించి ప్రభుత్వం దగ్గర ఏదైనా భోగట్టా ఉన్నదా ? ఉంటే ఎంత నష్టం వచ్చిందో చెప్పగలరా ?

శ్రీ పి వి నరసింహారావు —నెల్లూరు జిల్లా గురించే ప్రశ్న వచ్చింది అన్ని జిల్లాల గురించి భోగట్టా తిప్పకుండా గవర్నమెంట్ దగ్గర ఉండి ఉంటుంది వేరే ప్రశ్న వేస్తే చెపుతాము

శ్రీ వి సత్యనారాయణ (పెనుగొండ) — నాలుగు అణాలు పంట మాత్రమే ఉంటే రెమిషన్ యివ్వడానికి రెవెన్యూ డిపార్టుమెంటువారు రికమెండు చేస్తున్నారు

8 అణాలు, 10 అణాలు పంట పోయినప్పుడు కూడా రెమిషన్ యివ్వడం లేదు రెమిషన్ ప్రకటించామని ప్రభుత్వంవారు చెబుతున్నారు ఆర్థికంగా, రైతులకు ఎంత సహాయం చేయడమైనది నాల్గు అణాల పంట పండినప్పుడే కాకుండా 8 అణాలు పంట పండిన రెమిషన్ యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

Sri P V Narasimha Rao —I have already submitted, Sir, that remission of assessment and water rate have been granted as per rules, ఇప్పుడు ఉన్న రూల్సును అనుసరించి గ్రాంటు చేయబడినది 50 పర్సెంటు పంట వచ్చినప్పుడు రెమిషన్ యివ్వాలనేది వేరు ప్రశ్న ఇంటిగ్రేటెడ్ రూల్సు యిప్పుడు తయారవుతున్నాయని రెవెన్యూ మినిష్టరుగారు యింకో సందర్భములో చెప్పారు ఆ రూల్సు వచ్చినప్పుడు గౌరవ సభ్యులు సూచనలేమైనా చెపితే అప్పుడు ఆలోచించడం జరుగుతుంది

శ్రీ వి సత్యనారాయణ — రెమిషన్ యిచ్చామంటున్నారు ఎంత రెమిషన్ యిచ్చారో తెలవిస్తారా ?

Sri P V Narasimha Rao – Remission of land revenue which is payable in respect of those lands, Sir

ఈ లాండ్సుమీద లాండ్ రెవెన్యూ ఎంత అయితే payable గా ఉన్నదో అదంతా రెమిట్ చేయడం జరిగింది

శ్రీ కె గోవిందరావు (అనకాపల్లి) — ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ రెమిషన్ రూల్సు పెట్టబోతున్నామంటున్నారు అవి మెట్టప్రాంతాలకు వర్తింపచేస్తారేమో చెప్పగలరా ?

శ్రీ పి వి నరసింహారావు —అన్ని ప్రాంతాలకు వర్తిస్తాయి – మెట్టప్రాంతాలకు, పల్లపు ప్రాంతాలకు అన్నింటికి

శ్రీ కె గోవిందరావు —మెట్ట పైరులకు కూడ రెమిషన్ సూత్రాలు వర్తించేటట్లు చేసే ఆలోచన ఉన్నదా ?

శ్రీ పి వి నరసింహారావు —ఇప్పుడు ఆలోచన ఏమి ఉన్నదో తెలియదండి Rules తయారైన తరువాత హౌస్ ముందుకు వస్తాయనుకుంటాను అప్పుడు ఆలోచించుకోవచ్చు

శ్రీ ఎన్ సంజీవరెడ్డి —నెల్లూరు జిల్లాలో ఎవరికీ రెమిషన్ యివ్వలేదండి తక్కావి లోన్సు ఇవ్వడం జరిగింది

Sri P V Narasimha Rao —My information is that remission of assessment as well as water rate has been given Anyway, I would like to get the matter checked up once again

శ్రీ జి సి వెంకన్న —నాల్గణాల పంట పండితే రెమిషన్ ఇస్తున్నారు అయితే అక్కడ ఎంత పంటలో ఎంత రెమిషన్ ఇచ్చారో తెలియజేస్తారా ?

శ్రీ పి వి నరసింహారావు —రెమిషన్ ఇవ్వడానికి ఎంత నష్టం వస్తే ఇస్తారో అంత నష్టం వచ్చి ఉంటుందని వాళ్ళు satisfy చేసుకొని ఇచ్చారు ప్రతి గ్రామములో ఎంత నష్టం వచ్చినది ఎన్ని అనవారీ పంట పండినది వివరాలు లేవుకాని రెమిషన్ ఇచ్చినట్లు వాళ్ళు చెబుతున్నారు ఖచ్చితముగా దానినిబట్టి తప్పకుండా అక్కడ నష్టం వచ్చినదని రెవిన్యూ అధికారులు satisfy అయినాకనే రెమిట్ చేశారు అనుకోవాలి

శ్రీ తెన్నేటి విశ్వనాథం —ఇందాక మంత్రిగారు 5% పండినా రెమిషన్ ఇవ్వడమా అనేది ఆలోచించవలసిన విషయమన్నారు నేను అనేది 5% పోయినా ఇవ్వరా అని

శ్రీ పి వి నరసింహారావు —నేను అనలేదు

శ్రీ వి సత్యనారాయణ —మంత్రిగారు సెలవిచ్చిన సమాధానం clear గా లేదు Remission నాలుగు అణాలు పంట మాత్రం పండితేనే ఇస్తారు 12 అణాల పంట పోవాలి కాని ఇప్పుడు మొత్తం remission ఇచ్చామని మంత్రిగారు సెలవిస్తున్నారు అక్కడ సోదర సభ్యులు ఒక నయాపైస కూడా remission ఇవ్వలేదని అంటున్నారు అందుచేత నాలుగు అణాల వరకే పంట పండిందా లేక ఇంకా ఎక్కువ పండిందా, ఆ వివరాలు ఏమైన తెలియజేస్తారా ?

శ్రీ పి వి నరసింహారావు —ఎంత పంట పండిందనే వివరాలు ఏమీ లేవు కాని remission ఇచ్చామని వారు ఖచ్చితంగా చెప్పుతున్నారు వారేమో ఇవ్వలేదని అంటున్నారు It is a point of information, it is a point of fact, Sir, which can be checked up always

శ్రీ టి సీతారామయ్య (మదనపల్లి) —ఏప్రిల్ నెలలో, నెల్లూరు జిల్లాలోను, దాని ప్రక్క జిల్లా అయిన చిత్తూరు జిల్లాలోను, ముఖ్యంగా మదనపల్లి, వాయిల్పాడు, పుంగనూరు, ఈ మూడు తాలూకాలలో వడగండ్లవాన వచ్చి పంటలు చాలా దెబ్బ తిన్నాయి కనుక ఈ మూడు తాలూకాలలో ఎక్కడైనా relief measures ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచించిందా ?

Mr Speaker —A separate question may be put

శ్రీ కె ఎల్ నరసింహారావు —మంత్రిగారు రెండు విషయాలు చెప్పినారు ఒకటేమిటంటే acreage ఏదైతే దానిలో పేర్కొనబడిందో దానంతటికి remission ఇచ్చేశారని ఒక భాగము అన్నారు As per the rules remission ఇవ్వబడిందని ఇంకొక మాట అన్నారు As per rules అంటె, general గానే ఇస్తూ ఉంటారు ప్రత్యేకంగా వడగండ్లవాన వచ్చిందని దయదలచి ఇవ్వడం అనేది అక్కడ ఉత్పన్నం కాదేమో అంనుకని, ప్రత్యేకంగా అక్కడ వడగండ్లవాన వచ్చి విపరీతమైన నష్టం వచ్చింది గనుక ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధతీసుకొని rules కు అధిగమించి ఏమైనా సహాయం చేసెందా ?

శ్రీ పి వి నరసింహారావు —As per the rules, remission ఇవ్వడము, వడగండ్ల వానవచ్చినందుకు remission ఇవ్వడము, ఈ రెండు వేరువేరు చేయడం అనేది నాకు అర్థంకావడంలేదు వడగండ్ల వాన వచ్చింది కాబట్టే, as per rules, remission ఇవ్వడం జరిగింది

శ్రీ జి లచ్చన్న (సోంపేట) —పంటల నష్టములో ఇసుక మేటలు వేసిన భూములు కూడా ఉంటాయి వాటి విషయంలో remission మాత్రమే కాకుండా, reclamations కు ప్రభుత్వం ఏదైనా grants provide చేసిందా?

శ్రీ పి వి నరసింహారావు —Forty five thousand rupees వారికి ఇవ్వడం జరిగింది దాంట్లో వారేమైన ఈ విధంగా ఇసుక మేటలు వేసిన భూములకు కూడా ఇవ్వడం జరిగిందా అనే విషయం గురించి వివరాలు ఏమీ లేవండి

Mr Speaker —Members will please stand in their seats if they want to put questions, and if they do not stand in their seats, I don't take notice of them I want to tell this again

శ్రీ కె ఎల్ నరసింహారావు —As per the rules అని అన్నప్పుడు, వడగండ్ల వాన వచ్చింది కాబట్టి rules apply చేశారని మంత్రిగారు అన్నారు కాని single Survey Number దెబ్బతినినప్పటికి, ఆ గ్రామంలో, as per the rules remission ఇచ్చే ఆచారం ఉన్నది కాని, ఇప్పుడు వడగండ్ల వాన వచ్చి కొన్ని గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకొనిపోయాయి కాబట్టి ప్రభుత్వం ప్రత్యేకమైన orders ద్వారా remission ఇచ్చి తోడ్పడడానికి పూనుకొన్నదా ?

శ్రీ పి వి. నరసింహారావు —Remission ఎప్పుడు ఇస్తాము ? crops దెబ్బ తినినప్పుడు ఇస్తాము In this particular case, hail storm was the cause

అంతేగాని, hail storm కు లేదు తక్కినవాటికి వేరు అనే సమస్య లేదు ఒక సర్వే నంబరుగాని, పది సర్వే నంబర్లుగాని, అక్కడ గనుక crop దెబ్బతిన్నట్లయితే, తప్పకుండా remission ఇవ్వడం జరుగుతుంది

Minor Irrigation Tanks

105—

* 795 (4779) Q—*Sri E Ayyappa Reddy put by Sri C Bali Reddy (Pulivendala)* —Will the hon Minister for Planning and Panchayat Raj be pleased to state ,

(a) the number of Minor Irrigation tanks in the State under the administration of the Revenue Department, and

(b) the total avacut under these tanks ?

[*The Minister for Agricultural deputised the Minister for Planning and Panchayat Raj and answered the questions*]

The Minister for Agriculture for (Sri A Balrami Reddy)

(a) Minor Irrigation tanks are no longer under the Administration of Revenue Department They have been transferred to Panchayat Samithis within Panchayat Samithi Blocks and Zilla Parishads in non-Samithi areas, from 1—4—1961 The number of such tanks is 6),726

(b) 14,61,320 02 acres

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – ఇదివరకు minor irrigation అనేది Revenue Department క్రింద ఉండగా, వాటికి repairs చేసే విషయం గురించి ఒక జాబితా తయారు చేసి, ఒక plan ప్రకారంగా circle చేసి, ఆ circle ప్రకారంగా ఒకటి తరువాత ఒకటి ఆవిధంగా అయిదు సంవత్సరాలలో చేస్తూవుండేవారు ఇప్పుడు అది Blocks లోకి వచ్చిన తర్వాత ఆ circle break up అయింది అందువల్ల ఇప్పుడు వాటి repairs ఎట్లా చేస్తున్నారు? వాటికి డబ్బు ఎవరిస్తారు ? ఏ విధంగా repairs చేస్తున్నారు? దానికేమైనా plan ఒకటి ఉన్నదా? అదేమో చెప్పగలరా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి –గవర్నమెంటు పంచాయితీ సమితులకు డబ్బు యిచ్చేసినారు వాళ్ళు repairs చేస్తారు అయిదు సంవత్సరాలలో వాటన్నింటికీ repairs చేయించాలని ప్రభుత్వం ప్రయత్నంచేస్తున్నది

శ్రీ సి బాలిరెడ్డి –ఇప్పుడు ఈ tanks క్రింద ఆయకట్టు కొన్నివేల ఎకరాలని చెప్పారు ఈ అన్ని ఎకరాలకు నీరు ప్రవహిస్తున్నదా ? అన్ని ఎకరాలకూ నీరు supply చేస్తున్నారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి — చెరువుబాగా ఉంది మంచి పరిస్థితులు ఉన్నప్పుడు, నీరుపారుతుంది

శ్రీ సి గాలిరెడ్డి — ఇప్పుడు ఒక tank క్రింద 20 ఎకరాలు ఉందనుకోండి ఆ 20 ఎకరాలు ఆయకట్టు క్రిందే వస్తుంది కాని ఆ 20 ఎకరాలకు నీరు ప్రవహించదు ఆయకట్టు క్రింద మాత్రం మొత్తం 21 ఎకరాలు చెరుస్తారు దానికి water rate మాత్రం ఎక్కువ వేస్తారు నీరు ప్రవహిస్తున్నదని, కాని అట్లా నీరు ప్రవహించకుండా ఉండే భూములకు land assessmentలో కొంతతగ్గించి వాటికి water rate లేకుండా చేస్తారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి — అది రివిన్యూ మినిస్టరుగారిని అడిగితే, వారు దానికి సమాధానం చెప్పుతారు

శ్రీ పి సుందరయ్య (గన్నవరం),- On a point of order, Sir, ఒక ప్రశ్న అడిగినప్పుడు, రివిన్యూ మంత్రిగారిని అడిగితే చెప్పుతారు అనేది సమాధానంకాదు రివిన్యూ మంత్రిగారు ఏ కారణంచేతనైనా రాకపోయినాకూడా వారితరఫున మాట్లాడుతున్నప్పుడు, వారే సమాధానం చెప్పాలిగాని, అది రివిన్యూ మంత్రిగారిని అడిగితే చెప్పుతారని కూర్చోవడం అనేది సభా సాంప్రదాయంకాదు Subject వారిది కాకపోవచ్చు కాని, వారితరఫున సమాధానం చెప్పేదానికి కూర్చొన్నప్పుడు, ఆప్రశ్నకు సమాధానం చెప్పాలిగాని

శ్రీ ఎ బలరామిరెడ్డి — లేదండి, నేను Planning Minister తరఫున సమాధానం చెప్పుతున్నాను

శ్రీ పి. సుందరయ్య -Planning Minister తరఫున అయినప్పటికి కూడా minor irrigation అనేది Planning Ministerకు సంబంధించి వచ్చినప్పుడు, అంటే నీరు పారుదల కాకుండా ఉండేటటువంటి వాటికి minor irrigation క్రింద తక్కువ assessment వేస్తారా అన్నప్పుడు, అది గవర్నమెంటు policy. దానికి separate question వేయండనిగాని, లేక notice ఇవ్వమని గాని, చెప్పవచ్చు. కాని, ఇంకొక మంత్రిగారిని అడగండి అని చెప్పడంమాత్రం సభా సాంప్రదాయం కాదని నాయొక్క point of order

Mr Speaker —I am sorry to say you can say that a separate question may be put But to reply in this way, does not look proper as if it is not your concern.

Sri N Sanjiva Reddy — No, Sir, that is what exactly he meant When he said the Revenue Minister may be asked, he

meant that a separate question may be put to the Revenue Minister That is exactly what he meant

శ్రీ జి లచ్చన్న :—ఇప్పుడు ఈ minor irrigation tanks యొక్క సంఖ్య తెలియజేశారు మంత్రిగారు అవన్నీ ఇప్పుడు condition లో ఉన్నాయని మంత్రిగారు తెలియజేయగలరా ? conditionలో లేనటువంటి వాటియొక్క ఆయకట్టుకు water rate రద్దుచేయవలసిన బాధ్యత ఉంటుందని ప్రభుత్వము గుర్తిస్తుందా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి :—అన్నీ conditionలో ఉన్నాయని నేను చెప్పలేను. కాని వాటన్నింటిని conditionలో పెట్టటానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తుంది జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులద్వారా repair చేయిస్తూనే ఉన్నాము వాటికి కావలసిన డబ్బు ఇస్తూనేఉన్నాము కాని రివిన్యూకు సంబంధించిన విషయానికి మాత్రం separate question వేయండి

శ్రీ జి సి వెంకన్న :—ఇప్పుడు కొన్ని లక్షలు ఎకరాలని మంత్రిగారు చెప్పారు ఈసంవత్సరం ఎన్ని ఎకరాలు సాగులోకి తెచ్చారో సెలవిస్తారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి :—ప్రస్తుతము ఆ వివరాలు లేవండి

శ్రీ వి కె ఆదినారాయణరెడ్డి :—(గూటి) ఈచెరువులేమో పంచాయితీసమితులకు అప్పజెప్పామని అన్నారు. Supply channelsకు వచ్చేటప్పటికి, రివిన్యూ వాళ్ళకి, సమితివాళ్ళకు తగాదాలు ఎక్కువ అవుతున్నాయి గుత్తి సమితిలో అక్కడ కాలవకు repairsకు సంబంధించినంతవరకు, రివిన్యూవాళ్ళు మాకు బాధ్యతలేదని, సమితివాళ్ళు పనిచేయడానికి వీలులేకుండా రివిన్యూవాళ్ళు అభ్యంతరం పెడుతున్నారు ఈ విషయములో వారు clarification ఏదైనా కోరారా? ఆ విషయంగురించి clarification ఏమైనా పంపించారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి :— వాటిలో అవసరమైనచోట్ల supply channelsకు కూడా repairs చేయమని ఉత్తరువులు ఇవ్వబడినాయి

శ్రీ ఎం పిచ్చయ్య :—మరమ్మత్తులకోసం ప్రభుత్వం ఎంతడబ్బు ఖర్చు పెట్టిందో తెలియ జేస్తారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి :—ప్రస్తుతం ఆ వివరాలు నా దగ్గర లేవు

శ్రీ కె గోవిందరావు :—ఈ 60 వేల చెరువులలో గత 5 ఏళ్ళలో ఒకసంవత్సరానికి సగటున ఎన్ని చెరువులు మరమ్మత్తు చేశారో చెప్పగలరా?

శ్రీ ఎ బలరామిరెడ్డి — ప్రతి సంవత్సరానికి చెప్పలేను, కాని ఆయిదు సంవత్సరాలకొకసారి అన్నీ repair చేయాలనే ఉద్దేశ్యంతో మాత్రం ప్రభుత్వము ముందుకు పోతున్నది

శ్రీ పి సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) - ఈ tanks investigation P W D వాళ్ళు చేస్తున్నారు తరువాత implementation జిల్లా పరిషత్తు లేక సమితివాళ్ళు చేయాలి అందువల్ల జాప్యం జరుగుతున్నది అలా కాకుండా ఆయా జిల్లా పరిషత్తులకు గాని లేక పంచాయితీ సమితులకుగాని engineering staff ఎక్కువచేసి, investigation, వాళ్ళేచేస్తే జాప్యంలేకుండా పోతుందికదా ఆవిధంగా ఆలోచన చేస్తారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి — Investigation కూడా ఇప్పుడు జిల్లా పరిషత్తు engineering staff చేస్తున్నారండి

శ్రీ జి మల్లారెడ్డి — ఈ చిన్న నీటిపారుదల sourcesలో వంద ఎకరాలకు లోపల ఉన్నటువంటి river channels, ప్రాజెక్టులువలుకూడా చేరిఉంటాయా?

శ్రీ ఎ బలరామిరెడ్డి — ప్రస్తుతము ఆ సమాచారము నాదగ్గర లేదండి

శ్రీ టి బాలక్రిష్ణయ్య — కొన్ని పంచాయితీ సమితులలో మైనర్ ఇర్రిగేషన్ సూపరువైజర్సు, ఓవర్‌సీర్స్ లేనందున మైనర్ ఇర్రిగేషన్ ఛానల్స్ రిపేర్ చేయడంలో investigation చేయుటలో జాప్యం జరుగుతోంది కాబట్టి ప్రతి సమితికి ఒక మైనరు ఇర్రిగేషన్ సూపర్‌వైజరును, ఓవర్‌సీర్‌ను వేయించి శీఘ్రంగా రిపేర్స్ చేయిస్తారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి — పంచాయితీ సమితులలో సిబ్బంది ఉన్నదికాని overall supervision జిల్లా పరిషత్తు ఏగ్జిక్యూటివ్ ఇంజనీరు చూస్తుంటారు

శ్రీ పి వెంకటక్రిష్ణారెడ్డి (నందికొట్కూరు) - కర్నూలు జిల్లాలో మైనర్ ఇర్రిగేషన్ టేంక్సు ఎన్ని ఉన్నవి? వాటిక్రింద ఆయకట్టు ఎంతఉన్నది?

శ్రీ ఎ బలరామిరెడ్డి — కర్నూలు జిల్లాలో 200 ఎకరాలలోపుకు 718 చెరువులు ఉన్నవి మొత్తం 26,840 ఎకరాలభూమి ఉన్నది

శ్రీ తెన్నేటి విశ్వనాథం అయిదేండ్లకొకసారి పర్యాయంచొప్పున 60వేల చెరువులు బాగుచేస్తున్నట్లు ఆత్మ సంతృప్తి గవర్నమెంటుకుండినట్లున్నది కాని 10, 12, 15 సంవత్సరాలకుపైగా ఏ రిపేరులేని చెరువులు చాలాఉన్నవి విశాఖపట్టణంజిల్లాలో మాడుగుల బ్లాకులో చాలాఉన్నవి. వారిదృష్టికి తెస్తే దర్యాప్తు చేయించి రిపేరు చేయించుటకు వాటిమీద దృష్టి పెడతారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి – వీలైనంత శీఘ్రంగా రిపేరు చేయించడానికి ప్రయత్నం చేస్తాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – రెవిన్యూ డిపార్టుమెంటునుంచి చెరువులు పంచాయితీ సమితులకు పోయినందున రిపేర్సు చెయిస్తారు గాని అక్కడ నీరు ఉన్నదో, లేదో, తెలియదు ఇదివరకు ఉన్న సర్కిల్ బ్రేక్ అయినది 5 సంవత్సరములకు విధిగా ఈ సర్కిల్ రిపేర్ చేయాలి అది ఎట్లా చేశారో? అక్కడ పంట పండక పోతే రిపోర్టు చేసేవారు ఎవరు? అక్కడ ఆయకట్టు అంతా తడవదు వర్కు చేస్తున్నది పంచాయితీ సమితి ఆటువంటి సందర్భంలో ప్రభుత్వం cognisance తీసుకుంటారో

శ్రీ ఎ బలరామిరెడ్డి – పండకపోవడమనేది, దానికి రెమిషన్ రెవిన్యూ డిపార్టుమెంటువారు చూస్తున్నారు

శ్రీ పి గున్నయ్య – (కొత్తూరు) 200 ఎకరాల ఆయకట్టు ఉన్న చెరువులు పంచాయితీ సమితుల క్రింద ఉన్నవి పంచాయితీ సమితులకు కొద్దిగా డబ్బు ఉంటుంది వీరికి ఆ చెరువులు వచ్చి నాలుగయిదు సంవత్సరాలైనది కొన్ని చెరువులకు మరమ్మతులులేవు పి డబ్ల్యు డి వారిని అడిగితే అవి పంచాయితీలవి అంటారు కనుక 100 ఎకరాలు ఆయకట్టు ఉన్న చెరువులను పంచాయతీలకు ఇచ్చి 100కు పైన ఆయకట్టు ఉన్న చెరువులు పి డబ్ల్యు డి వారికి ఇస్తే ప్రజలకు సదుపాయం కలుగుతుంది ఆ ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి – అటువంటి ఆలోచనలేదు తెలంగాణాలో 100 ఎకరాలలోపు చెరువులు పంచాయితీ సమితులకు స్వాధీనం చెయబడినవి ఆంధ్రలో 200 ఎకరాలలోపు చెరువులు సమితులకు ఇచ్చారు.

శ్రీ పి గున్నయ్య – ప్రతి గ్రామంలో 200 ఎకరాల ఆయకట్టు ఉంటేనే P W D వారు మరమ్మతు చేస్తామంటున్నారు 200 ఎకరాలకు రెండు ఎకరాలు తక్కువయినా ఆ చెరువు మీది కాదు అంటున్నారు కనీసం 150 ఎకరాలపైన ఆయకట్టు ఉండే చెరువులు ప్రభుత్వం తీసుకొని మరమ్మతులు చేయించుటకు ఏర్పాటు చేస్తారా.

శ్రీ ఎ బలరామిరెడ్డి – అటువంటి ఆలోచనలేదు 200 ఎకరాలలోపు చెరువులు రిపేరు చేయడానికి డబ్బు పంచాయితీ సమితులకు, జిల్లాపరిషత్తులకు, అప్పగిస్తున్నాము కనుక చిక్కు ఉండదు

శ్రీ కె రాజమల్లు — (చిన్నూరు) లక్షరూపాయలు మించిన ఎస్టిమేట్సు పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తులు, రెవిన్యూబోర్డుకు పంపితే వారు డబ్బు సాంక్షన్ చేయడానికి ఏర్పాటు చేయబడింది అటువంటి ఎస్టిమేట్సు ఎన్ని రెవిన్యూబోర్డుకు పంపారు? వారు ఎన్ని సాంక్షన్ చెశారు?

శ్రీ ఎ బలరామిరెడ్డి — ఆ information లేదు

శ్రీ పి వెంకటరెడ్డి — పంచాయితీ సమితులకు ఇచ్చిన చెరువులు రిపేరు చేయడానికి ఒక్కొక్క చెరువుక్రింద గవర్నమెంటుకు వచ్చే total assessment 10 x 10 times మించి ఉంటే చేయడానికి వీలులేదు 10 times కంటె ఎక్కువ ఖర్చు చేయవలసి ఉంటే ఆ పని చేయడానికి వీలులేకుండా ఉన్నది. అది 20 timesకు పెంచడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి — వెనుకబడిన ప్రాంతాలలో చేయుటకు ప్రభుత్వం కొన్ని సవరణలు చేసింది అంతకంటె వివరాలులేవు

శ్రీ యన్ వెంకటస్వామి — (పరుచూరు) 5 సంవత్సరాలలో మైనర్ యిరిగేషన్ చెరువులు రిపేర్సు చేయిస్తున్నామన్నారు అవి ఎప్పుడు రిపేర్ చేసినది ఇంకా ఎప్పుడు చేయాల్సినది information లేదని చెబుతున్నారు. Information తెప్పించి టేబుల్ మీద పెట్టటానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి — 61 సం లో చెరువులు పంచాయితీ సమితులకు, జిల్లాపరిషతులకు వప్పజెప్పారు ఇంకా 3, 4, సంవత్సరాలున్నది—ఇవన్నీ పూర్తి చేయడానికి టైము శీఘ్రంగా రిపేర్సు చెయించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది

శ్రీ టి కె ఆర్ శర్మ — మైనర్ ఇరిగేషన్‌కు కేటాయించే డబ్బు జిల్లాలవారీగా, సమితులవారీగా పంచుతారా? ఆ మొత్తాలు ఏ పద్ధతిమీద కేటాయిస్తున్నారో చెబుతారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి — ప్రతి జిల్లాలో ఉండే minor irrigation sources ప్రభుత్వానికి తెలుసు దానినిబట్టి, జిల్లాల అవసరాలను బట్టి భాగిస్తుంటారు

శ్రీ పి వెంకటరెడ్డి — (ఉదయగిరి) వెనుకబడిన ప్రదేశాలకు 10 times అనేది సడలించామంటున్నారు అటువంటి ఉత్తరువులు రాలేదు, తొందరగా పంపిస్తారా? మైనర్ ఇరిగేషన్ ఎస్టిమేటు 10 times ఉన్నదానికి 20 times చేయడానికి ఉత్తర్వులు పంపిస్తారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి — ఇప్పుడు నావద్ద ఆ రూల్సు లేవు, information లేదు

శ్రీ కె రాజమల్లు — Grants-in-aid క్రింద చెరువుల మరమ్మతుకు రెవిన్యూబోర్డునుంచి డబ్బు allot చేసేది ఉంటే, పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు Grant in-aid క్రింద ఎంత allot చేశారు?

శ్రీ సి కె నారాయణరెడ్డి — (పైలేరు) మైనర్ ఇర్రిగేషన్ టాంక్సు రిపేర్సుకు ఇచ్చిన funds చాల తక్కువ, సరిపోవుటలేదు ఆ funds increase చేయడానికి అవకాశం ఉన్నదా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి — శీఘ్రంగా రిపేర్స్ చేయడానికి ప్రయత్నం చేస్తోంది నాలుగయిదు సంవత్సరాలలో అన్నీ రిపేరు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మనవి చేశాను

శ్రీ జి లచ్చన్న — Minor irrigation tanks మరమ్మతులకు ఉద్దేశించి ఇచ్చిన estimated amount ఎంత ? ఈ ఏడాది ఎంత కేటాయించింది?

శ్రీ ఎ. బలరామిరెడ్డి — Information లేదు

Panchayat Raj Executive Sub-ordinate Service

106—

*812 (4900) Q *Sri K Rajamallu* — Will the hon Minister for Planning and Panchayat Raj be pleased to state

(a) whether it is a fact that the Government decided to create a Panchayat Raj Executive Subordinate Service in Andhra Pradesh , and

(b) if, so, when it will come into effect ?

Sri A Balarami Reddy — (a) yes

(b) The matter is under consideration

శ్రీ కె. రాజమల్లు — Executive Subordinate services, details చెబుతారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి — District Panchayat Officer, Deputy Panchayat Officers, Executive Officers ఈ సర్వీసెస్ constitute చేయాలని ప్రభుత్వ ఆలోచనలో ఉన్నది కాని ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు

Flood Control Schemes

.107—

*108 (1870) Q — *Sri P Rajagopal Naidu (Put by Sri G Latchanna)* —Will the hon Minister for Irrigation and Power be pleased to state

(a) the Flood Control Schemes to be taken up during the Third Five-Year Plan in the State, and

(b) the schemes already sent to Central Water and Power Commission for sanction?

The Minister for Irrigation and Power (Sri A C Subba Reddy) —(a) and (b) — A paper is laid on the Table of the house

Paper laid on the Table of the House

GOVERNMENT OF ANDHRA PRADESH
PUBLIC WORKS DEPARTMENT

Scheme to be taken up during III Plan

1 Godavari Flood Banks,

2 Yerrakalva Reservoir,

3 Upputeru Widening Scheme,

4 Tammileru Reservoir,

5 Survey, Research and purchase of Scientific Instruments

6 Staff for investigation

7 Flood banks on Cheyyar River near Pothapi village

8 Flood banks in Vamsadhara River basin.

9 Flood banks in Nagavalli river basins.

10 Flood banks in Varaha Basin,

11 Flood banks in Sarada river basin,

12 Installation of Gauge stations and flood warning systems in Godavari, Krishna and Pennar Basins.

13 Other spillover schemes,

14 Flood Control schemes in Telangana Region

Schemes already sent to Central Water and Power Commissions

1 Tammileru Reservoir

2 Yerrakalva Reservoir,

3 Improvements and widening of Upputeru River

L Venkatakrishnan,
Additional Secretary to Govt

శ్రీ వి సత్యనారాయణ —అధ్యక్షా! మూడవప్లానులో తీసుకోబడే స్కీములో ఎర్రకాల్వ రిజర్వాయర్ ఉదహరించారు సి డబ్ల్యు పి సి. వారికి పంపబడిన స్కీమ్సుక్రిందకూడా ఎర్రకాల్వ రిజర్వాయర్ను పేర్కొన్నారు ఈ ఎర్రకాల్వ రిజర్వాయర్ స్కీమును ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా శ్రీకప్ చేసి పూర్తిచేయక పోవటంచేత, ఐదు సంవత్సరాలనుండి వరుసగా పది, పదిహేనువేల ఎకరాలలో పూర్తిగా పంట నష్టమవుతున్నది ఈ స్కీముకు సి డబ్ల్యు పి సి నుండి అనుమతి ఎప్పుడు వస్తుంది) ఆస్కీము ఎప్పుడు అమలుపరచటానికి ప్రయత్నంచేస్తారు?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — మొట్టమొదట ఈ ఎర్రకాల్వ రిజర్వాయర్ మూడవ ప్రణాళికలో లేదు తరువాత యీ ప్లాను పంపించాము వారు కొన్ని అభ్యంతరాలు తెలిపి, మళ్ళీ వెనక్కు పంపించారు ఆ అభ్యంతరాలు సరిచేసి ఇంకా వారికి పంపలేదు, పంపబోతున్నాము

శ్రీ ఎ సర్వేశ్వరరావు (ఏలూరు) -**Flood control** క్రింద 14 స్కీములు మూడవ ప్రణాళికలో తీసుకొంటామని చెప్పారు తమ్మిలేరు రిజర్వాయర్, ఎర్రకాల్వ రిజర్వాయర్ ఉప్పుటేరు వైడినింగు స్కీము సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమీషన్ వారికి పంపినామన్నారు అవి మొత్తం పాడిపంటలకు మనుష్యుల బ్రతుకుకు నష్టం కలుగ చేస్తున్నవి కాబట్టి ఆ స్కీములలో ప్రతి ఒక్క స్కీము ఏ స్టేజ్లో ఉన్నదో తెలుపుతూ, ఒక డీటైల్డు రిపోర్టు హవుస్ ముందు పెడతారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి — వాటిలో కొన్ని సి డబ్ల్యు పి సి కు పంపించినవి ఉన్నవి కొన్ని స్పిల్ ఓవర్ స్కీమ్సు ఉన్నవి మూడవ ప్రణాళికలో లేనివి ఐదారున్నవి వాటిని ఈప్లాన్‌లో తీసుకోవటానికి గలకారణాలను సి డబ్ల్యు పి సి వారు వ్రాసి పంపించమంటే, అవి వ్రాసి పంపిస్తున్నాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, గోదావరి ఫ్లడ్ బేంక్స్ స్కీము ఏ స్టేజ్‌లో ఉంది? గేజింగ్ స్టేషన్స్, ఫ్లడ్ వార్నింగ్ సిస్టమ్స్ గోదావరి, కృష్ణా పెన్నార్ మీద పెడతామన్నారు, అది పెట్టటం జరిగిందా ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి — గోదావరినదిమీద ఫ్లడ్ బాంక్స్ పూర్తిగావచ్చినవి గేజింగ్ స్టేషన్స్ గురించిన డిటైయిల్సు సి డబ్ల్యు ప సి కి పంపించినారు ఇంకా దాని ఆమోదం రాలేదు

శ్రీ జి లచ్చన్న — ప్రతిఏటా బాహుదానదిలో వచ్చే వరదలవల్ల పంటభూములకు నష్టం వస్తుందనేది ప్రభుత్వం గమనించి బాహుదానదిపై వరదకంట్రోలు స్కీము ఏదైనా ఆలోచన చేయదలచుకొందా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — అది ఇందులో లేదు దానిని గురించి ఆలోచిస్తాము

శ్రీ కె అప్పారావు (కైకలూరు), — ఉప్పుటేరు వైడెనింగ్ స్కీముకు ఎస్టిమేట్స్ ఎంత, ఈ మూడవ ప్లాన్‌లో ఎంత ఖర్చుపెట్టారు? ఇంకా ఎంత ఖర్చు పెట్టబోతున్నారు?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — ఈ స్కీముకూడా స డబ్ల్యు ప సి పరిశీలనలో ఉంది దానికి కొంత ఖర్చుపెట్టాము అది స్టాప్ చెయమని, ఆస్కీముకూడా తమకు పంపించమని స డబ్ల్యు ప సి, అడగటంవల్ల దానిని వారికి పంపించటం జరిగింది

శ్రీ రాంగోపాలరెడ్డి (మైలారం), — అధ్యక్షా ఈ వరద విధ్వత్సానికి అవకాశం లేకుండా చేయటానికి ఎంతకాలం పడుతుందో చెప్పగలరా?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి — అది మని చేతిలోలేదు

శ్రీ వి సత్యనారాయణ — తమ్మిలేరు రిజర్వాయర్, ఎర్రకాల్వ రిజర్వాయర్ ఈఉప్పుటేరు వైడనింగ్ స్కీము మూడవ ప్రణాళికలో తీసుకొంటామంటున్నారు. కాని ఇంకా వాటికి సి, డబ్ల్యు పి, స నుండి పర్మిషన్ రాలేదని అంటున్నారు, మూడవ ప్రణాళిక అంతానికైనా పర్మిషన్ వస్తుందా? తమ్మిలేరు రిజర్వాయర్, ఎర్రకాల్వ రిజర్వాయర్ ఎస్టిమేట్స్ ఎంతో తెలియజేస్తారా?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి — వీటిని మూడవ ప్రణాళికలో వేయటానికి సి డబ్ల్యు పి సి వారు ఒప్పుకోలేదు మన గవర్నమెంటు వాటిని మూడవ ప్రణాళికలో వేయాలని వారికి పంపించినాము కొంత పనికూడా చేసినారు అప్పుడు వారు ఈ 14 లో 2, 3, 10, 11, 12 14 స్కీములయొక్క ఆవశ్యకత ఏమిటని, వెంటనే ఆస్కీములను యీ ప్లానులో తీసుకోవలసిన అవసరము ఏమిటని కొన్ని ప్రశ్నలు వేసి పంపించారు వాటికి జవాబులు వ్రాసి పంపిస్తున్నాము

శ్రీ పి వి రమణ (కొండకర్ల) — అధ్యక్షా! విశాఖజిల్లాలోని శారద, వరాహ నదులమీదఫ్లడ్ బాంక్స్ కాకుండా, ఈ రెండునదులకు సంబంధించిన డ్రయినేజ్ స్కీమ్స్ (సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమీషన్ వారికి పంపించనక్కరలేని స్కీమ్స్-) ప్రభుత్వదృష్టికి వచ్చాయా? వస్తే వాటిని మూడవ ప్రణాళికలోపల పూర్తి చేయటానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — అవి రానక్కరలేదండి వేరే ప్రశ్న వేస్తే జవాబు చెప్పగలను

శ్రీ జి. సంజీవరెడ్డి — అధ్యక్షా! మంత్రిగారు తెలంగాణా స్కీమ్సులో మూడింటినే చూపించారు ఇతర స్కీములు లేవా? ఉంటే వాటిని ఎందుకు సి డబ్ల్యు పి సి వారికి పంపలేదు?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — ఉన్నవి, పంపించినాము

శ్రీ కె అప్పారావు — ఉప్పుటేరు వైడనింగ్ స్కీము ఆపివేసినట్లుగా మంత్రిగారు చెప్పారు మాకు భయంగావుంది ఎందుకు ఆపుచేశారు?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — సి డబ్ల్యు పి సి వారు దానికి ఒక కాంప్రెహెన్సివ్ స్కీము పంపించమని చెప్పిన తరువాత, అది పంపించటం జరిగింది

శ్రీ పి సుందరయ్య — ఉప్పుటేరు వైడనింగ్ స్కీముకు ఎంత డబ్బు ఖర్చు పెట్టారో మంత్రిగారు చెప్పలేదు ఎంత ఖర్చుపెట్టారు? సి. డబ్ల్యు పి సి వారు ఆపుచేయమన్నారు కాబట్టి కొంత డబ్బు ఖర్చుపెట్టినా ఆపుచేశారనుకోండి ఆస్కీము క్రింద కొన్నిలక్షల రు లు ఖర్చుపెట్టినితర్వాత ఆపుచేయటం అన్నది సరైందికాదు. కాబట్టి ఎంత ఖర్చుపెట్టారో తెలియజేస్తారా? ఏదశలో అయినా, ఎంత చిన్న ప్రాజెక్టు అయినా - మైనర్ ఇరిగేషన్ తోసహా - ప్లానింగ్ కమీషన్ అనుమతి పొంది రావలసినదేనా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —పదిలక్షల రూ లకు మించిన ఏ స్కీము అయినా, సి డబ్ల్యు పి సి కి పోవలసిఉన్నది ఉప్పుటేరు డ్రెయినేజ్ కు చాలా ఖర్చు అవుతుంది ఇది మీడియమ్ ఇరిగేషన్ స్కీము క్రిందకు వస్తుందికాబట్టి, దీనిపై సి డబ్ల్యు పి సి కు కొంత అధికారం ఉంది

శ్రీ పి. సుందరయ్య —దానికి ఎంతఖర్చవుతుంది? ఇప్పటికి ఎంతఖర్చుపెట్టారు?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —Separate question వేయండి

శ్రీ పి సుందరయ్య —అది యీ క్వశ్చన్ కే సంబంధించినదండి

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి —ఎంతవరకు ఖర్చుపెట్టాము, ఎంతఖర్చవుతుందన్నదానికి ఫైనల్ ఎస్టిమేట్స్ కావాలి ఇప్పటికికొంత ఖర్చుపెట్టారు నాకు తెలిసినంతవరకు (ఇది కరెక్టుకావచ్చు, కాకపోవచ్చు) ఇప్పటికి 10, 15 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినారనుకొంటున్నాను ఇప్పుడు కొంత ఖర్చుపెట్టినప్పటికి — అది ఉపయోగంలో లేకుండా ఉందికాబట్టి దానికి ఫైనల్ గా ఒకస్కీమువేసి ఆస్కీముప్రకారం చేయవలెనని ఉద్దేశ్యంతో వారు అడిగారు

శ్రీ పి సుందరయ్య —డ్రెడ్జింగు సముద్రంనుండి కొల్లేరువరకు వేశారు ఆ స్కీములో కొంతభాగమే చేసి, పూర్తిస్కీము చేయకుండానే, ఆస్కీమువల్ల ఉపయోగం లేదనే నిర్ణయానికి ఏవిధంగా వచ్చారు, ఇప్పటికి 15 లక్షలు ఖర్చుపెట్టారుకదా, 10 లక్షలకుమించి సి డబ్ల్యు పి సి వారిపర్మిషన్ కావాలన్నప్పుడు, ఆ 10 లక్షలకు 25 లక్షలు ఖర్చుపెట్టిన తర్వాత, దానిని ఆపుచేయవలసిన అవసరం ఏమివచ్చింది? అల్లాగే ఆస్కీము పూర్తి అయ్యేవరకు ఇంకో 15 లక్షలు ఖర్చుపెట్టవచ్చునుకదా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —దానికింకా 15 లక్షలు ఖర్చుపెట్టినా, 20 లక్షలు ఖర్చుపెట్టినా అది ఉపయోగకరంగా ఉంటుందా, లేదా అన్నసందేహంవచ్చింది డ్రెడ్జర్స్ తో వేస్తే బాగుంటుందన్న ఉద్దేశ్యంతో డ్రెడ్జర్స్ కొరకు ఆర్డరుచెయ్యడం జరిగింది

Srisailam Hydro-Electric Scheme

108.—

* 228 (3549) B —*Sri P Koteswara Rao* (*Put by Sri P Subbayya*)–Will the hon Minister for Irrigation and Power be pleased to state

(a) whether any assurance has been given by Sri O V Alegesan, the Central Minister for Hydro-Electricity that early sanction will be given to Srisailam Hydro-Electric Scheme , and

(b) if so, when it is likely to be started and completed ?

Sri A C Subba Reddy -(a) No, Sir

In his statement to the Parliment on 23—3—1963, the Union Minister for Irrigation & Power stated that the Andhra Pradesh Government could go ahead with the Srisailam Hydro-Electric Scheme, subject to such security and examination, as are normally carried out by the Central Water & Power Commission and the Planning Commission.

(b) The Prime Minister of India laid the Corner Stone for the Project on 24—7—1963 It is excepted to be completed in six to seven years

శ్రీ తెన్నేటి విశ్వనాథం — గవర్నర్ ఎడ్రస్‌లో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని వ్రాశారు కౌన్సిల్‌లో ఒకప్రశ్నకు ఆన్సర్ చెబుతూ, క్లియరన్స్ రాలేదన్నారు ఈ వైరుధ్యం ఏమిటి ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —కొన్ని ఎస్టిమేట్స్ స్క్రూటినీ కాలేదు ప్రిలిమినరీ వర్క్స్ చేసుకొంటూ పోతున్నాము. ప్రిలిమనరీ వర్క్స్ అంటే — బిల్డింగ్స్, రోడ్స్, వాటర్ అండ్ పవర్ సప్లయి అరేంజ్‌మెంట్స్, provision for other needs, స్టాఫ్‌కు సౌకర్యాలు, కృష్ణానదిపై బ్రిడ్జి కన్‌స్ట్రిక్షన్, టనెల్స్ త్రవ్వకం— ఈపనులు చేసుకోమని ఆర్డర్స్ వచ్చాయి ఫైనల్‌గా డామ్‌గురించి, దాని కెపాసిటీ, సైజ్ గురించి అది ఎక్కడకట్టాలనే దానినిగురించి ఇంకా నిర్ణయానికి రాలేదన్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —Clearanceలేకుండా ప్రారంభించేటప్పటికి green signal తోనే మనం తిరిగి రావలసి వస్తుందేమో! — అది ఆలోచిస్తారా? Administrative sanction అన్నివస్తే clearance అని మేము అర్థం చేసుకుంటున్నాము Technical, Administrative రెండూ clearance వచ్చినతరువాతనే final clearance క్రింద లెక్క వేసుకుంటున్నాము ముందు ప్రారంభించేటప్పటికి stages లో తేడా వస్తుందేమో! అది ఏమైనా తెలిసినదా! clearance వచ్చినదానిలో ఈ difficulties రావుగదా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — Clearance వచ్చినట్లే, Diversion tunnel కావాలి ఒకసంవత్సరం Diversion tunnel త్రవ్వడానికే అవుతుంది. Diversion

tunnel మొదలైనవి తయారు చేసేటప్పటికి మేము plan యిస్తాము అన్నారు.

శ్రీ జె. మల్లారెడ్డి :—శ్రీశైలం, పోచంపాడు పెద్ద ప్రాజెక్టులు foundations వేసినప్పుడు మంత్రిగారు శాసనసభ్యులందరిని తీసుకపోయి చూపెట్టినారు విషయాలు బాగా తెలిసినాయి ఇవి పెద్దప్రాజెక్టులు, ప్రతిసారి ప్రశ్న వేసి వాటిని గురించి information తీసుకోవాలంటే చాలకష్టం అవుతుంది దయచేసి ప్రతి సంవత్సరం Budget Session జరిగేటప్పుడు వివరంగా ప్రకటనచేసి Table పైన పెడతారు ?

Mr Speaker :—Progressive work of every year

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి :—Every year పెట్టడానికి నాకేమీ ఆక్షేపణలేదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—Table పైన పెట్టడంకాదు మంత్రిగారు యిచ్చే information లో major projects విషయం యిస్తూనేఉన్నారు 5 లక్షలుగాని 4 లక్షలుగాని ఖర్చయ్యే ప్రాజెక్టుల గురించి యివ్వాలంటే కష్టం. ఉన్న డజన్ major projectలు ద 50 లక్షలుగాని కోటిగాని, 10 కోట్ల రూపాయలుగాని ఖర్చుఅయ్యే ప్రాజెక్టులగురించి తప్పకుండా మంత్రిగారి noteలో యింకా వివరంగా యిస్తారు

శ్రీ పి. వెంకటకృష్ణారెడ్డి :—శ్రీశైలం ప్రాజెక్టు 6, 7 సంవత్సరాలలో పూర్తి అవుతుంది అని చెపుతున్నారు నందికొట్కూరు తాలూకాలో కొన్ని గ్రామాలు 2, 3 సంవత్సరాలలోనే వదలవలసివచ్చే పరిస్థితులు వస్తున్నాయి రైతులు చాల భయంతో ఉన్నారు వారిగృహవసతివిషయం, నష్టపరిహారంవిషయం గురించి ముఖ్యమంత్రిగారు ఇరిగేషన్ మంత్రిగారు ఉభయులుకలసి ఒకప్రకటనచేసి వారికి తగిన వసతులుకల్పించి భయాందోళనలేకుండా చేసేదానికి ఒకప్రకటన చేస్తారా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి :—ప్రాజక్టులు మునిగిపోయే villages లోనివారు లేచి పోవాల్సిందే వారికినష్టపరిహారం యివ్వకుండానే వాళ్ళను లేచిపొమ్మనేదిలేదు. మునిగిపోయేముందు నష్టపరిహారంయిచ్చి ఆగ్రామాదులు స్వాధీనపరచుకొన్న తరువాతనే అదిముంపు అవుతుందిగాని అంతకుముందు ముంపుకాదు అందువల్ల దానికోసం statement అనవసరం అనుకుంటున్నాను.

శ్రీ పి సుందరయ్య :—శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో Preliminary works-bridge కట్టి, road works కు electricity supply కి, diversion channel త్రవ్వేదానికి మాకు permission వచ్చినది అన్నారు ఇన్ని వచ్చిన తరువాత technical clearance రాలేదని ప్రభుత్వం ఎందుకని చెబుతూ వచ్చినది ఇది ప్రజలను గందరగోళం చేసేదానికి దారి తీసుండా లేదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి —Technical clearance about the construction of the dam ఇవన్నీ preliminary works. Dam కట్టడానికి ముందు diversion tunnel కావాలి Diversion tunnel యిచ్చి divert చెయనిదే గాని మనం అక్కడ కట్టలేము ఆ dam ఎక్కడ కట్టవలె, 10 గజాల యివతల కట్టవలెనా అవతల కట్టవలెనా అనేది decide చేయడంలో ఉన్నారుగాని యింకొ విధంగా దానికి clearance రాకుండా ఉండలేదు

శ్రీ పి సుందరయ్య —Diversion tunnel త్రవ్వడానికి ఎంత estimation అయి ఉంటుందని చూస్తే కోటి రూపాయలు తక్కువ కాదని నేను అనుకుంటున్నాను. Bridge, Diversion tunnel, road, buildings, electric supply చేసేదానికి 2, 3 కోట్ల రూపాయలతో కావలసిన పని ఆరంభించిన తరువాత ఈ ప్రాజెక్టుకు technical clearance రాలేదు అని అన్నారు Technical clearance Dam కు రాలేదు, అసలు శ్రీశైలం ప్రాజెక్టుకు technical clearance రాలేదు అంటే అసలు పని కూడ మొదలుపెట్టలేదు అని అర్థం వస్తున్నది ఏమి చెసినా ఉప్పుటేరు widen చేసినట్లు మనం చేసినదంతా గంగలో పోసినట్లుగా అవుతుంది అనుకుంటారు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు యింతవరకు వచ్చింది, యింతవరకు రాలేదు, దీనికోసం కృషి చేస్తున్నామని ప్రకటన చేయకుండా ప్రజలను గందరగోళం చేసే విధంగా ఎందుకు ఒకటి తరువాత ఒకటి statement యిస్తున్నారు ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —నేను statement ఎక్కడా యిచ్చినట్లు నాకు జ్ఞాపిక లేదు

శ్రీ పి సుందరయ్య —మీరు అంటే మీరు కాదు, ప్రభుత్వం మంత్రి అంటే ప్రభుత్వంతో సమానం గవర్నరు speech లో ఉన్నది Council లో యిచ్చిన సమాధానం ఉన్నది సుబ్బారెడ్డిగారు మంత్రిగా ఉండి ఏమి చెప్పారు అనికాదు నేను అడిగినది ప్రభుత్వం యిచ్చిన ప్రకటనలలో ఉన్నాయని అడుగుతున్నాను

శ్రీ ఎన్ సంజీవరెడ్డి —సుందరయ్యగారికి కూడ తెలుసును నాగార్జునసాగర్ ప్రాజెక్టు కూడ ప్రారంభించిన తరువాత 10, 12 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన తరువాత finalగా sanction వచ్చింది. Technical details అన్ని examine చేసి స్థూలంగా ప్రాజెక్టు పని ప్రారంభించాము Tunnel అంటే రు 70, 80 లక్షలు అవుతుందో యింకా ఎక్కువే అవుతుందో, కొన్ని కోట్ల రూపాయల works sanction చేయబడ్డాయి కాబట్టి technical గా అంతా examine చేసి final report యిచ్చే వరకు యిది ఆగేదేమీలేదు నాగార్జునసాగర్ ది 4 ఏళ్ళ తరువాత వచ్చినది సుందరయ్య

గారికి, ఆంధ్రదేశానికి, అందరకు తెలుసు పని ప్రారంభం అయింది పని జరుగుతోంది. ఇది ఎప్పుడూ నిలిచిపోదని విస్పష్టంగా మనం అందరము అంగీకరించే విషయమే

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —వారు చెప్పినది కరక్టే నాగార్జునసాగర్ మొట్టమొదట sanction రాకుండా చేశారు తరువాత first stage అని, second stage అని, tunnel యిటు పెట్టాలని, tunnel లో కూడా పోవలెనా, లేక open channel తీసుకుపోవలెనా, 45 miles లో ఆపండి అని యిన్ని చిక్కులు వచ్చేటప్పటికి ప్రజలు గందరగోళంలో పడుతున్నారు తరువాత power house పెట్టడమా, లేదా అనే question వచ్చింది అట్లాంటి conceptions clear గా ఉంటే యిప్పుడు సుబ్బారెడ్డిగారు damకు alignmentకు clearance రాలేదు, diversion మాత్రమే యిచ్చారు అని చెప్పుతున్నారు Dam alignment clear గా లేకపోయినట్లయితే diversion మళ్ళీ మార్పు చేయవలసిన స్థితి రావచ్చు అందుచేత యింతవరకు ఏ clearance ఉన్నదో, ఏ clear opinion ఉన్నదో స్పష్టముగా చెప్పితే సంతోషంగా వినాలని ఉన్నది

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —Dam alignment ఆ ప్రాంతంలో 10 గజాలు పైన చేసినా, 10 గజాలు యివతల చేసినా diversion tunnel నుండి తిరాలి దానిని గురించి finalise అయింది Diversion canal కు tenders పిలుస్తున్నాము ఇస్తున్నాము కూడ Dam విషయంలోనే C P W C వారు ఆ laboratories లో test చేసి finalise చేస్తున్నారు ఆ విధంగా clearance రాలేదనుకున్నా తక్కిన clearances అన్నీ వచ్చినవి

Estimate for 'Suddarevam' anicut at Papaipet village, Narsampet Taluk

109—

*308 (4033) *Q —Sri A Venkateswar Rao* — Will the hon Minister for Irrigation and Power be pleased to state

(a) the estimated amount of 'Suddarevam' anicut at Papaipet village, Narsampet Taluk, Warangal District ,

(b) the area that would be brought under cultivation after construction of the anicut , and

(c) whether the Government would sanction the proposals for the construction of anicut before the end of Third Five-year Plan period?

Sri A C Subba Reddy —(a) The estimated amount will be known only after the detailed investigation of the scheme is conducted and the plans and estimates are prepared by the Chief Engineer, Minor Irrigation

(b) About 3,000 Acres

(c) The question of sanctioning it will be examined after the detailed investigation is conducted and plans and estimates are prepared

శ్రీ ఎ వెంకటేశ్వరరావు —4 సంవత్సరములనుంచి investigation కొరకు రావడం పోవడం జరుగుతోంది, అది ఎప్పుడు చేయిస్తారు కనీసం ఈ 3rd five year plan లో sanction చేయించి ఆ scheme take up చేస్తారా లేదా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఈ estimation Minor Irrigation క్రింద వస్తే 3rd five year plan లో అవుతుంది. Medium Irrigation క్రింద వస్తే 4వ ప్లాన్‌లోనైనా దీనిని చేయగలమా అనే సందేహం ఉన్నది అందువల్ల Detailed plan వచ్చిన తరువాత యిది minor క్రింద వస్తుందో medium irrigation క్రిందకు వస్తుందో తెలిసిన తరువాత ఈ plan లో చేయగలమా, 4వ plan లో చేయగలమా అనే విషయం దృఢంగా చెప్పగలము

శ్రీ ఎ వెంకటేశ్వరరావు —Investigation అయినా తొందరగా చేయించండి

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —చేస్తాము.

శ్రీ కె రామయ్య చౌదరి —P W Department వారు మొట్టమొదట investigation అంటారు Detailed investigation అంటారు. మళ్ళీ Supervision అంటారు తరువాత Revenue report, Collector report అంటారు దాని వల్ల రెండు మూడు సంవత్సరాలు ఒక స్కీముకే ఆలస్యం జరగడం రైతులు ఆందోళన పడడం సకాలంలో సహాయం లభించకపోవడం జరుగుతోంది కనుక investigation, Detailed investigation అనేది లేకుండా ఒకేతడవ అర్జీ పెట్టుకున్న తరువాత investigation చేసి అది లాభదాయకంగా ఉంటే వెంటనే ప్రారంభించడానికి, జాప్యం తొలగించడానికి గవర్నమెంటు ప్రయత్నం చేస్తుందా ?

Mr Speaker – You want the whole clause to be taken away ?

Sri P Subbaiah – When it is made a cognizable offence, there is the Central Act, this is a Special Act The Central Act always prevails over a State Act or a Special Act Therefore it is also superfluous

Mr Speaker – They must have copied the whole thing from some other Act Perhaps they have copied from the Madras Act Let the whole thing be there, there is no harm Nothing is lost, some of them are superfluous Mr Gopalakrishnaiah, are you pressing your amendment ? It is unnecessary, Mr Gopalakrishnayya Since it is made a cognizable offence anybody can go and complain to the police

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — నా సవరణను ప్రెస్ చేస్తున్నాను

Mr Speaker – Anyhow you are pressing for your amendment

Sri Vavilala Goplakrishnayya – Yes, sir

Mr Speaker – The question is

'Add the following as item (iv) in sub-clause (2) of Clause 5

'(iv) Upon a report by the person himself or his relatives' "

The amendment was negatived

Mr Speaker – The question is

"That Clause 5 do stand part of the Bill"

The motion was adopted

Clause 5 was added to the Bill

Clause 6

Sri Y Sivarama Prasad – Sir, I beg to move

"For clause 6 substitute the following

'The Andhra Pradesh (Andhra Area) Prevention of Couching Act, 1945 (Act XII of 1945) is hereby repealed"

Mr Speaker – Amendment moved

(Pause)

Mr Speaker – The question is

For clause 6 substitute the following

'The Andhra Pradesh (Andhra Area) Prevention of Couching Act, 1945 (Act XII of 1945) is hereby repealed"

The amendment was adopted

Mr Speaker – The question is

That clause 6, as amended, do stand part of the Bill"

The motion was adopted

Clause 6, as amended, was added to the bill

Clause 1 and Preamble.

Mr Speaker – The question is

"That clause 1 and Preamble do stand part of the Bill "

The motion was adopted

Clause 1 and Preamble were added to the Bill

Sri Y Sivarama Prasad – Mr Speaker, Sir, I beg to move

"That the Andhra Pradesh Prevention of Couching Bill 1963, as reported by the Regional committee be read a third time "

My Speaker – Motion moved

శ్రీ జి బాపనయ్య (నిడుమోలు) కండ్ల ఆపరేషన్ చేయడానికి B class Medical practitioners కు (ఆయుర్వేదం, హోమియోపతి డాక్టర్లకు) అవకాశం ఇచ్చినందువల్ల ఇబ్బంది కలుగుతుందేమోననే అనుమానం ఉంది

శ్రీ వై శివరామప్రసాద్ – Medical practitioners అంటే Indian Medical Council వారు register చేసినవారుకాని B class Medical practitioners కారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – గవర్నమెంటు జనరల్ హాస్పటల్స్ లోను హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్సులోను Eye Specialists ఉంటారు మునిసిపల్ హాస్పిటల్సుకు ఈ స్పెషలిస్టును అప్పుడప్పుడు పంపి ఆ ప్రాంతములలో ఉండే పేషంట్స్‌కు వైద్య సహాయం అందజేయిస్తారా ఇప్పుడు కండ్లజబ్బులు ఎక్కువవుతున్నాయి పేదప్రజలు పెద్ద డాక్టర్లవద్దకువెళ్లి హెచ్చు డబ్బుఖర్చుచేయలేరు అటువంటి సహాయం చేసినప్పుడే ఈ బిల్లువల్ల సత్ఫలితాలు కలుగుతాయి

శ్రీ వై శివరామప్రసాద్ – కొన్నిచోట్ల మొబైల్ యూనిట్స్ ఉన్నాయి విలేజస్‌కువెళ్లి చూస్తున్నారు ద్రవ్యంలభ్యమైతే ఇంకా ఎక్కువ చేయటానికి యత్నిస్తాము

Mr Speaker – The question is

"That the Andhra Pradesh Prevention of Couching Bill, 1963 as reported by the Regional Committee be read a third time "

The motion was adopted

THE EPIDEMIC DISEASES (ANDHRA PRADESH EXTENSION AND AMENDMENT) BILL, 1963 (AS REPORTED BY THE REGIONAL COMMITTEE)

Sri Y Sivarama Prasad – Mr Speaker, Sir, I beg to move

"That the Epidemic Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1963 (as reported by the Regional Committee) be read a second time "

Mr Speaker – Motion moved

శ్రీ వై శివరామప్రసాద్ — ఈ Epidemic diseases ను control చేయడానికి ఈ Epidemic Diseases Act ఇదివరకు ఒక్క ఆంధ్రలోనే ఉన్నదండి హైదరాబాదులో నైజాముగారు చేసిన ఒక ఫర్మానా ప్రకారంగా, ఒక్క Prevention of Plague Rules మట్టుకే ఉన్నాయి తుదకు అవన్నీకూడా అంతటా uniform గా ఉండాలని ఆంధ్రలోఉన్న Act, దాని Amendments కూడ ఇక్కడ తెలంగాణాకు కూడా వర్తించేటట్లు చేస్తున్నాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, ఈ Epidemics Act ను అన్ని ప్రాంతాలకు extend చేస్తున్నాము అన్నారు కాని ఈ epidemic diseases వచ్చినప్పుడు, దానికి సరియైన రక్షణమాత్రం ప్రభుత్వము ఇంతవరకు కలుగజేయకుండా ఉన్నది అది వచ్చాక చాలరోజులకుగాని దాన్ని గురించి శ్రద్ధ తీసుకోవడం లేదు ప్రభుత్వం దీనికోసం మందులు మొదలైనవి తీసుకొని వస్తున్నారు కాని అవి actual గా వెళ్ళవలసిన చోటికి వెళ్ళకుండా, ఇంకొక చోటకి వెళ్లుతున్నాయి. అవి అమ్మకాలు జరుగుతున్నాయి వీటన్నింటిని ప్రభుత్వము అరికట్టి, epidemics వచ్చిన వెంటనే అరికట్టడానికి చర్యలు తీసుకొనేటట్లు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ఇంతకంటె ఎక్కువగా చేయడానికి ఆలోచిస్తారా! లేక ఇంతకంటె ఎక్కువ చేయలేరా?

శ్రీ వై శివరామప్రసాద్ — దాన్ని గురించి వీలైనంత వరకు, సాధ్యమైనంతవరకు, sincere గానే చేస్తున్నామని మనవి చేస్తున్నాను

Mr Speaker - The question is

"That the Epidemic Diseases (Andhra Pradesh Exten-

sion and Amendment) Bill, 1963, as reported by the Regional Committee be read a second time "

The motion was adopted

Clauses 2 *to* 5

Mr Speaker - The question is

"That clauses 2 to 5 do stand part of the Bill "

The motion was adopted

Clauses 2 to 5 were added to the Bill

Clause 1

Mr *Speaker* - The question is

"That clause 1 do stand part of the Bill "

The motion was adopted

Clause I was added to the Bill

Preamble

Mr. Speaker - The question is

"That Preamble do stand part of the Bill "

The motion was adopted,

The Preamble was added to the Bill

Sri Y Sivarama Prasad - Sir, I beg to move

"That the Epidemic Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1963, as reported by the Regional Committee, be read a third time

Mr. Speakee - Motion moved.

(Pause)

Mr. Speaker - The question is

"That the Epidemic Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1963 as reported by the Regional Committee, be read a third time."

The motion was adopted,

THE ANDHRA PRADESH PATHOLOGY AND ANATOMY (EXTENSION AND AMENDMENT) BILL, 1963 (AS REPORTED BY THE REGIONAL COMMITTEE)

Sri Y Sivarama Prasad - Mr Speaker, Sir, I beg to move

"That the Andhra Pradesh Pathology and Anatomy (Extension and Amendment) Bill, 1963 as reported by the Regional Committee be read a second time

Mr Speaker - Motion moved

(Pause)

Mr Speaker - The question is

"That the Andhra Pradesh Pathology and Anatomy (Extension and Amendment) Bill, 1963, as reported by the Regional Committee, be read a second time"

The motion was adopted

Clauses 2 to 8

Mr Speaker - The question is

"That Clauses 2 to 8 do stand part of the Bill"

The motion was adopted

Clauses 2 to 8 were added to the Bill

Clause 9

Sri Y Sivarama Prasad - Mr Speaker, Sir, I beg to move

"In the Schedule to be substituted by clause 9 for item 11, substitute 'The Kakatiya Medical College, Warangal' for 'The Warangal Medical College, Warangal'

Mr Speaker - Amendment moved

(Pause)

Mr Speaker - The question is

"In the Schedule to be substituted by clause 9 for item

11, substitute 'The Kakatiya Medical College, Warangal' for 'The Warangal College, Warangal'

The amendment was adopted

Sri Y Sivarama Prasad - Sir, I beg to move

"Insert the following item as item 12

'12 Sri Venkateswara Medical College, Tirupathi' "

Mr Speaker - Amendment moved

(Pause)

Mr Speaker - The question is

"Insert the following item as item 12--

"12 Sri Venkateswara Medical College, Tirupathi "

The amendment was adopted

Sri Vavilala Gopalakrishnayya - Mr Speaker, Sir, I beg to move

"Add the following items in the schedule -

"12 The Venkateswara Ayurveda College, Vijayawada

13 The Ramamohana Ayurveda College, Guntur "

Mr Speaker - Amendment moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, వెంకటేశ్వర ఆయుర్వేద కాలేజి, విజయవాడ, ఆయుర్వేద కాలేజి గుంటూరు, ఇవి కూడా అందులో చేర్చాలని ఇప్పుడు ఉన్నటువంటి ఆయుర్వేద కాలేజస్‌ను కొన్నింటిని చేర్చారు వీటిని అందులో చేర్చటం ఏకారణంవల్లనో జరగ లేదు అందువల్ల Schedule లో ఇచ్చినవాటిలో ఇవి కూడ ఉండేటట్లయితే ఇప్పుడున్నటువంటి Medical Colleges అన్నిటికి ఉపయోగ గా ఉంటుంది అందుకని తప్పకుండా ఈ రెండింటిని కూడ add చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

Sri Y Sivarama Prasad - Under section 2 (e) of the main Act, it is proposed to be extended, Government can notify other institutions in addition to those contained in the schedule Therefore, it is not necessary to include these institutions as proposed by the hon Member

దానికి ఇదివరకు Act లోనే Powers ఉన్నాయి ఇప్పుడు ఇందులో అనంతలక్ష్మి ఆయుర్వేద కాలేజి అనేది వున్నది వాళ్లు కావాలని అడిగి ఏ దానికి equip చేశారు కాని ఇప్పుడు వీరు ఇంతవరకు అడగలేదు, శవాలు కావాలని తరువాత, దీనికి Permission ఇచ్చేముందు, అక్కడ bodies ను proper గా dissect చేయడానికి కావలసిన పరికరాలు అక్కడ ఉన్నాయా, అదంత hygienic surroundings లో చేస్తున్నారా, అవన్నీకూడ చూడవలసి యుంటుంది ఇంకా దానికి అక్కడ diplomas ఏమైన ఇస్తున్నారా అనేదికూడ పరిక్ష చేయవలసి యుంటుంది కాబట్టి వాళ్లు అడగకముందే, అవన్నీ చూడకముందే ఆ ఏర్పాటు చేయడం అనవసరం ఎప్పుడైన అడిగితే, దానిని ఆలోచించి ఇవ్వడానికి గవర్నరుగారికి power ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ power ఉందంటే, అసలు Schedule లో ఇప్పుడు అవన్నీ ఇవ్వవలసిన అవసరమే లేదు ఎప్పుడైతే Empowering Clause ఉంటుందో దానితోటి ఎప్పుడుపడితే అప్పుడు చేసుకోవచ్చు, కాని మనను ఇప్పుడేమైన Specific గా కొన్ని ఇస్తున్నాము, మనం దృష్టిలో పెట్టుకొన్నది అన్నీ ఇచ్చేశామన్న మాట అట్లాంటప్పుడు, ఇవికూడా ఇవ్వడానికి ఏమి అభ్యంతరమో అర్థంకావటంలేదు ఇదివారు అంగీకరించకపోతె నేనువిధిగా నా Amendment press చేయవలసి ఉంటుంది

శ్రీ పి సుందరయ్య :— అధ్యక్షా, అసలు, నేను పెద్ద వైద్య శాస్త్రజ్ఞుణ్ణి కాదనుకోండి కాని anatomy, pathology విషయంలో చనిపోయిన శవాలు, వాటిలో ఏరకంగా ఉంటుందో చూచేదానికోసం, ముఖ్యంగా Surgery కి ఇవి ఉపయోగపడతాయని నా అభిప్రాయము కాని హోమియోపతిలో Surgery ఉన్నదని నాకు ఇంతవరకు తెలియదు ఏదో జబ్బునుబట్టి, ఆరోగ్యతత్వమునుబట్టి మాత్రలు ఇవ్వడం అనేది general గా జరుగుతూ వున్నది ఇదివరకు ఎక్కడైన హోమియోపతి సర్జన్ operate చేసినకేసుగాని, ఉదాహరణ గాని ఎక్కడా వినలేదు ఏ పత్రికలలో కూడ రాలేదు ఇప్పుడు మంత్రిగారు హోమియోపతి కాలేజిలలో ఈ anatomy study చేసుకొనేదానికి కావలసిన మృత కళేబరాలను ఇచ్చేదానికి వాటిని ఇందులో include చేసారు, అయితే హోమియోపతి కాలేజస్‌లో అటువంటిది అవసరమా ? ఇప్పుడు వాళ్లు కోరితే ఇస్తామని అన్నారు, వాళ్లు కోరితే ఇవ్వవచ్చు అది సమస్యకాదు కాని, అసలు హోమియోపతి కాలేజస్‌లలో surgery లేకపోయినప్పుడు ఈ anatomy ని ఇంత లోతుగ్గా study చెయవలసిన అవసరం ఉన్నదా ? లేకపోతే వీటన్నింటిని ఈ రకంగా supply చేయటంవల్ల ప్రజలలో వాటిపట్ల ఒకరకమైన అభిప్రాయాన్ని కలిగిస్తున్నారా ? అనేది ఆధునిక కాలేజిస్‌లో మాదిరిగా ఈ హోమియోపతి కాలేజిలో కూడా ఈశవ పరీక్ష చేసేటటువంటి విజ్ఞానం లభించేటటువంటి ఒక పరిపూర్ణమైన

కాలేజి ఇది అనే ఒకఅభిప్రాయాన్ని ప్రజలకు కల్పించాలనే ఉద్దేశమా? తరువాత అక్కడ చేరిన విద్యార్థులు మాకు ఈ హక్కులు కావాలంటే మీరు అక్కడ ఎందుకు గాను చేరారని వాళ్లమీద పడటం ఎందుకు? కనుక ఏ ఉద్దేశంతో హోమియోపతి కాలేజస్‌కు ఈ శవాలను ఇవ్వాలని అనుకుంటున్నారో నాకు అర్థం కావటంలేదు అది కాస్త వివరిస్తారా?

శ్రీ వై శివరామప్రసాద్ — హూమియో సిస్టములో సర్జరీ కొద్దిగాఉన్నదని చెబుతారు, అక్కడ కాలేజీలో చదువుకునేటప్పుడు Construction of the body, అవయవాలు ఏమిఉంటాయో, ఏమి చికిత్స చేయాలో, అవి తెలుసుకొనుటకు కావాలని అడిగారు అక్కడ కొత్తగా కాలేజి పెట్టారు కావలసిన హైజినిక్ సరౌండింగ్స్ ఉన్నవి వారికి ఇవ్వడానికి దీనిని ఇందులో చేర్చమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్ సత్యనారాయణరావు (టెక్కలి) - హూమియోపతీ కాలేజి అయినా, ఆయుర్వేద కాలేజిఅయినా, సిద్ధ అయినా, మదులు దేహారోగ్యం కొరకే ఇస్తారుగనుక వైద్యం నేర్చుకునేవారు ఎనాటమీ, ఫిజియాలజీ, పెథాలజీ—ఇవి అందులోబాగా తెలుసుకొంటేనే ఆ వైద్యము అభివృద్ధిలోకి వస్తుందని నా అభిప్రాయం

Mr Speaker – I will now put the amendment of Sri Vavilala Gopalakrishnayya to vote

The question is

"Add the following items in the schedule

12 The Venkateswara Ayurveda College, Vijayawada

13 The Ramamohana Ayurveda College, Guntur"

The amendment was negatived

Mr Speaker – The question is

"That Clause 9, as amended, do stand part of the Bill"

The motion was adopted

Clause 9, as amended, was added to the Bill

Clauses 10 *and* 11

Mr Speaker – The question is

"That Clauses 10 and 11 do stand part of the Bill"

The motion was adopted

Clauses 10 and 11 were added to the Bill

Clause 1 and Preamble

Mr Speaker - The question is

"That Clause 1 and Preamble do stand part of the Bill"

The motion was adopted

Clause 1 and Preamble were added to the Bill

Sri Y Sivarama Prasad - Mr Speaker, Sir, I beg to move

"That the Andhra Pradesh Pathology and Anatomy (Extension and Amendment) Bill, 1963, as reported by the Regional Committee, be read a third time "

Mr Speaker - Motion moved

(Pause)

Mr Speaker - The question is

"That the Andhra Pradesh Pathology and Anatomy (Extension and Amendment) Bill, 1963, as reported by the Regional Committee, be read a third time "

The motion was adopted

THE ANDHRA PRADESH NURSES AND MIDWIVES (EXTENSION AND AMENDMENT) BILL, 1963 (AS REPORTED BY THE REGIONAL COMMITTEE)

Sri Y Sivarama Prasad -Speaker, Sir, I beg to move

"That the Andhra Pradesh Nurses and Midwives (Extension and Amendment) Bill, 1963 as reported by the Regional Committee be read a second time "

Mr Speaker - Motion moved

శ్రీ వై శివరామప్రసాద్ – అధ్యక్షా, ఇదివరకు ఉన్న ఆంధ్ర ఆక్టును తెలంగాణాకు extend చేయటం జరుగుతోంది ఇదివరకు ఆక్టులో 'nurses and mid-wives అని ఉండేదానికి ఇప్పుడు "auxiliary nurse mid-wives and health-visitors" అనేదికూడి చేర్చడమైనది తెలంగాణా చట్టంలో ఉన్న దాయీల క్లాసిఫికేషన్ పోయింది కౌన్సిల్ మెంబర్సును పెంచడానికి అమెండ్‌మెంట్ ఉన్నది ఇప్పుడు ఈ బిల్లును introduce చేయడమైనది

శ్రీ జి సి వెంకన్న — ఇదివరకు ఉన్న "midwives" అనేదానికి బదులు "maternity assistant" అని చేరిస్తే బాగుంటుందేమో

శ్రీ పి సుందరయ్య — ఈ బిల్లులో "Constitution of the Council"లో కొన్ని ఇన్‌స్టిట్యూట్సులోని Nursing Superintendents ను మాత్రమే ఆ కౌన్సిల్‌లో చేర్చుకొనుట, కొన్ని ఇన్‌స్టిట్యూట్సులో వారిని చేర్చుకొనకపోవుట, జరిగింది దానికి కారణాలు ఏమిటి? ఆ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయుటలో గవర్నమెంటుయొక్క స్కీము ఏమిటి!

శ్రీ వై శివరామప్రసాద్ — రెండు హాస్పిటల్స్—ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్, కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్టణం—లోని Nursing Superintendents ను ఈ కౌన్సిలులో వేయడంజరిగింది అన్ని హాస్పటల్సులోని వారిని చేరిస్తేసంఖ్య ఎక్కువయి పోతుందని, expenses ఎక్కువై పోతాయని మనవి చేస్తున్నాను ఈ ఇద్దరు Nursing Superintendents ఇతరులను Represent చేయవచ్చును తరువాత ఈకౌన్సిల్‌లో Assistant Director of Medical Services (Nursing) కూడ వారందరి interests కాపాడటానికి ఉన్నారుగనుక ఇంకా ఆ సంఖ్యను ఎక్కువ చేయడం అవసరం లేదని మనవి చేస్తున్నాను

శ్రీ పి. సుబ్బయ్య — అధ్యక్షా, Staff nurses విషయంలో కొంత గందరగోళం జరిగినట్లు తెలుస్తోంది Medical fieldలో seniority ఎవరికి అంటేవారికి ప్రమోషన్ ఇస్తే చక్కగా పని జరుగుతుందని భావించాలి. కాని regional basis పైన జూనియర్సును సీనియర్సుగా చేయటం వల్ల, సీనియర్సుగాఉండే staff nurses, male-nurses, బాధపడుతున్నారు ఆవిధంగా కర్నూలు హాస్పిటల్‌లో చేరారు కనుక regional basis అనేది కాకుండ seniority and efficiency ని దృష్టిలోవుంచుకొని ఆలోచిస్తారా?

శ్రీ తెన్నేటి విశ్వనాథం — అధ్యక్షా, నర్సుల సంఖ్య హెచ్చుచేయాలి. విశాఖపట్టణం హాస్పిటల్ స్పెషల్ వార్డులో 18 గదులున్నవి. అక్కడ రాత్రిపూటఒక్క నర్సును మాత్రమే ఉంచుతారు. ఎక్కువమందిని నియమించాలంటే డబ్బు లేదంటారు. డబ్బు కావాలంటే మార్గం — గదికి రూ1 చొ॥ అద్దె హెచ్చు చేయండి. స్పెషల్ వార్డులోకి వచ్చేవారు ఇంకొక రూపాయి ఇవ్వటానికి అంగీకరిస్తారు. ఆ ప్రకారం చేస్తే నెలకు రు540లు వస్తాయి. ఇలాగా కొంతమంది సుశిక్షితులైన నర్సులను నియమించవచ్చునని మనవి చేస్తున్నాను

శ్రీ జి బాపనయ్య — అధ్యక్షా, నర్సెస్ విషయంలో కొన్ని సంవత్సరాల సర్వీస్ అయిన తరువాతకూడ Probation period declare చేయుటలేదు ఎన్ని సంవత్సరాలు ఉద్యోగంచేస్తే Probation period, declare చేస్తారు? మేట్రన్‌గా declare చేయడంలో ఆలస్యం జరుగుచున్నందున salaries, increment, లో ఇబ్బంది కలుగుతోంది అర్హతగలవారిని వెంటనే declare చేయుటకు అవకాశం ఉంటుందా అని అడుగుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, "Nurses Council" ఏర్పాటుచేయడం హర్షించదగిన విషయం ఇప్పుడు Nurses position చాలా అన్యాయంగా ఉంటోంది ప్రభుత్వం, వారివిషయంలో తీసుకోవలసినశ్రద్ధ తీసుకొనుటలేదు రోగులయొక్క proportion ననుసరించి నర్సులను నియమించడానికి ప్రభుత్వం ఆలోచించుటలేదు వారికి కావలసిన equipment అవి ఇచ్చుటలో శ్రద్ధ చూపుటలేదు వారికి training ఇస్తున్నప్పుడు కావలసిన facilities హాస్పిటల్సులో కలుగజేయుట లేదు [illegible] వారికి చాల యిబ్బంది [illegible] వారు స్టూడెంట్సుగా ఉండేటప్పుడు హాస్టలులో ఉంటారు, హాయిగానే ఉంటుంది. [illegible] ఉద్యోగంల్లో చేరిన తరువాత transfer చేసేటప్పుడు వారిని శిక్షిస్తున్నారో అన్నట్లు ఆదిలాబాదునుంచి తిరుపతికో లేక తిరుపతినుంచి శ్రీకాకుళమో వేస్తున్నారు వారిమీద grudge తీర్చుకొనే పద్ధతిలో transfer చేయుట న్యాయంకాదు అటువంటి cases ఇప్పుడు అవసరమైతే చెప్పడానికి సిద్ధంగానే ఉన్నానుగాని వారిపేరు చెప్పితే వారిని ఏమైనా చేస్తారేమోనని భయం వీలైనంతవరకు దగ్గర హాస్పటల్సుకు మార్చడం, పెండ్లి కానివారుంటే వారు క్షేమంగా ఉండగలిగిన చోట్లలో ఉంచటం అవసరం.

ఈ కౌన్సిల్ ఏర్పాటు చేయడంచూస్తే వారినుంచి దానిలోకి [illegible] ఇద్దరు ముగ్గురుకన్న లేరు ఆఫీసర్సును ఆకౌన్సిల్ లో వేశారు. [illegible] లైసెన్సుఉంటే ఎలక్షన్సులో రావడానికి ముగ్గురుకన్న ఎక్కువ [illegible] చేయుట న్యాయంగాలేదు ఆ కౌన్సిల్ లో సభ్యులు మొత్తం 38 మంది ఉంటారు వారిలో నర్సెస్ నుండి ఎలక్టు అయినవారు ఇద్దరు మాత్రమే ఉన్నారు అది ఎట్లా వారి కౌన్సిల్ అనిపించుకొంటుంది? అది ఎట్లా వారి ఇంటరెస్ట్సును కాపాడుతుంది? దానిలో సభ్యుల సంఖ్యను పెంచవలసిన అవసరం ఉంది ఆ కౌన్సిల్ లో నర్సెస్ నుండి ఎన్నుకొనబడే వారు కనీసం పదిమంది అయినా ఉండే అవకాశం కల్పించకపోతే న్యాయం కాదు దానికి తగినటువంటి పద్ధతిలో వారికి కావలసిన సౌకర్యాలు కలుగజేసే ప్రభుత్వం

చేయమని కోరుతున్నాను నర్సెస్ తరఫున ఆ కౌన్సిల్‌లో ఇద్దరు మాత్రమే ఉంటే అసలు యీ బిల్లుయే లేకపోవటం మంచిదని నా అభిప్రాయం.

శ్రీ వి వి. కృష్ణంరాజు (తుని) అధ్యక్షా, శ్రీవిశ్వనాథంగారు చెప్పిన విషయాలతో నేనుఏకీభవిస్తున్నాను వారీమధ్య హాస్పటల్‌లో కొంత కాలం ఉండటం చేత, వారి అనుభవం బట్టి చెప్పారు అయితే, వారు శుభ్రమైన నర్సులు కావాలన్నారు దాని డెఫినిషన్ ఏమిటో విశ్వనాథంగారు చెబితే బాగుంటుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం — "శుభ్రమైన" అనేదానికి డెఫినిషన్ రాజా వారికంటె నేనెక్కువ చెప్పలేను

శ్రీ బి నాగభూషణరావు (వరంగల్) అధ్యక్షా, నర్సెస్ ట్రయినింగ్ అయిపోయిన తర్వాత, వారికి ఉద్యోగం ఇవ్వటం ఎట్లాఉన్నా, వారిని రిజిష్టర్ చేసుకొనే సౌకర్యం ఇదివరకు ఉండేది ఈమధ్య అటువంటి సౌకర్యం ఆపుచేసినట్లు తెలుస్తున్నది నర్సింగ్ ట్రయినింగ్ కాగానే ఒక పరీక్ష పెట్టి, అందులో ఉత్తీర్ణులైన వారిని రిజిష్టర్ చేసుకోటానికి ఏమి ఆటంకం ఉన్నదో తెలియటంలేదు వారినుండి ఒక సంవత్సరమో, ఆరునెలలో పని తీసుకొన్న తర్వాత, వారు రిజిష్టర్డ్ కేండిడేట్స్ కాదు కాబట్టి తీసివేస్తున్నామని చెప్పి, యీ మధ్య వరంగల్ ఎస్ జి. ఎం. హాస్పటల్‌లో ఇతర జిల్లాపరిషత్ హాస్పటల్స్‌లో వారిని తొలగించటం జరిగింది రిజిష్టర్డ్ కేండిడేట్స్‌ను మాత్రమే తీసుకొన్నారు పరీక్ష కాగానే ఉత్తీర్ణులైన వారందరిని రిజిష్టర్ చేసుకొనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను ఈమధ్య నేను ఒక కేసు విషయంలో నిలోఫర్ హాస్పటల్‌కు పోయిఉంటిని అప్పుడు రాత్రి అయినది జబ్బుతో ఉన్న చిన్న పిల్లవాడిని తీసుకువెడితే, ఏ రూమ్‌కు తీసుకువెళ్లాలోకూడ చెప్పేందుకు అక్కడ నర్సెస్ లేరు. ఆ గైడెన్స్ ఇచ్చేవారుకూడలేరు ఆ రూమ్ వెతికేలోపుననే ఆ పిల్లవాడు చని పోవటం జరిగింది ఆ తల్లిదండ్రుల ఘోష చెప్పనలవికాదు కాబట్టి రాత్రివేళలందు ప్రాపర్ గైడెన్స్ ఇవ్వటానికి హాస్పటల్స్ తగినంతమంది నర్సులను ఏర్పాటుచేస్తే బాగుంటుంది. నర్సెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారందరిని రిజిష్టర్ చేసుకొనే ఏర్పాటు చేస్తే, చాలామంది రిజిష్టర్డ్ నర్సెస్ మనకు దొరుకుతారని మనవిచేస్తున్నాను మంత్రిగారు అటువంటి సౌకర్యం కలుగజేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్ — అధ్యక్షా, నర్సెస్‌ను ఇంక్రీజ్ చేయుటానికి గల కష్టాలను ఇదివరకే మనవిచేశాను, నర్సుల రిప్రజెంటేషన్ సరిగా లేదని అన్నారు.

"Two registered nurses elected in the prescribed manner by the registered nurses, midwives, auxiliary nurse-midwives and health visitors, One member elected by the Trained Nurses Association of India, and One member elected by the Examining Board, Nurses Auxiliary of the Christian Medical Association of India"

ఇంకా నామినేటు చేయబడే నర్సెస్ ఉన్నారు అందువల్ల వారి ఇంటరెస్ట్, ఎక్కువ సేఫ్‌గార్డ్ చేయటానికి వీలున్నది వారి ఇంటరెస్ట్ సేఫ్‌గార్డ్ చేయటానికే యీ కౌన్సిల్ ఉన్నది కొన్ని హాస్పటల్స్‌లో నర్సులు తక్కువ ఉన్నమాట నిజమే దానికి ఆర్థిక పరిస్థితే కారణమని అంటారనికూడ అన్నారు అవును నిజమే, ఆర్థికపరిస్థితే దానికి కారణము. ఆర్థికస్థోమత ఉంటే ఎంతమంది నర్సులనైన వేయటానికి అభ్యంతరం ఉండదు శుభ్రమైన నర్సులను వేయటంలేదని అన్నారు "శుభ్రమైన" అంటే ఏమిటో అర్థం కాలేదు. నర్సులు దక్షిగా ఉంటే, అక్కడ ఉంచరు వెంటనే పంపివేస్తారు. ఈ బిల్లును ఆమోదించవలసినదిగా సభ్యులను కోరుతున్నాను.

Mr Speaker :—The question is :

"That the Andhara Pradesh Nurses and Midwives (Extension and Amendment) Bill, 1963 be read a second time."

The motion was adopted

Clauses 2 to 4

Mr Speaker – The question is ;

"That clauses 2 to 4 do stand part of the Bill."

The motion was adopted

Clauses 2 to 4 were added to the Bill

Sri Y Sivarama Prasad – Sir, I beg to move :

"In clause 5 (1) for the words 'Andhra Nurses and Midwives Council', substitute the words "Andhra Pradesh Nurses and Midwives Council"

Mr Speaker – Amendment moved

(Pause)

Mr Speaker – The question is

"In clause 5 (i) for the words 'Andhra Nurses and Midwives Council', substitute the words 'Andhra Pradesh Nurses and Midwives Council."

The amendment was adopted

Mr Speaker - The question is

That clause 5, as amended do stand part of the Bill"

The motion was adopted

Clause 5, as amended, was added to the Bill"

Clause 6

Sri Vavilala Gopalakrishnayya - Sir, I beg to move

"Add the following at the end of sub- clause (1) (i) of Section 3

(i) the Nursing Superintendent, Government General Hospital, Guntur

(j) the Nursing Superintendent, Government General Hospital, Kurnool

(k) the Nursing Superintendent, Government General Hospital, Kakinada

(l) the Nursing Superintendent, Government General Hospital, Warangal

(m) the Nursing Superintendent, Government General Hospital, Tirupathi

Mr Speaker – Amendment moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఈ కౌన్సిల్‌లో డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీ

సెస్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఉస్మానియా జనరల్ హాస్పటల్, నర్సింగ్ సూపరింటెండెంట్ కె జి హాస్పటల్ విశాఖపట్టణం, సూపరింటెండెంట్ గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పటల్ హైదరాబాద్ మొదలైన వారిని సభ్యులుగా వేశారు కాని తరువాత వచ్చిన జనరల్ హాస్పటల్స్ పెద్దవి ఉన్నవి గుంటూరు జనరల్ హాస్పటల్‌లో 800 మంది పేషంట్స్ ఉన్నారు కర్నూలు జనరల్ హాస్పటల్ — ఒక రీజినల్ హాస్పిటల్‌గా డెవలప్ అయినది కాకినాడ, వరంగల్ హాస్పటల్ తిరుపతి హాస్పటల్‌ను ఇంతకు ముందే ఒప్పుకొన్నారు కాబట్టి యీ హాస్పటల్స్‌లో ఉన్న నర్సింగ్ సూపరింటెండెంట్స్‌కూడ యీ కౌన్సిల్‌లో ఉండటం అవసరం కాబట్టి యీ సవరణ నేను మూవ్ చేస్తున్నాను మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను

శ్రీ పి సుందరయ్య — గవర్నమెంట్ యీ సవరణను అంగీకరించాలని నేను కూడ కోరుతున్నాను ఆ కౌన్సిల్‌లో మెంబర్స్ ఎక్కువమంది అయిపోతున్నారనే వాదన సరైన వాదన కాదు మన ఆంధ్రప్రదేశ్‌లో గవర్నమెంట్ క్రింద నడపబడుతున్న అన్ని జనరల్ హాస్పటల్స్‌లో ఉన్న నర్సింగ్ సూపరింటెండెంట్స్‌ను యీ కౌన్సిల్‌లో చేర్చటం అవసరము నర్సింగ్ సూపరింటెండెంట్ — ఉస్మానియాజనరల్ హాస్పటల్ హైదరాబాదు సూపరింటెండెంట్ గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పటల్ విశాఖపట్నం కె జి హాస్పటల్ నర్సింగ్ సూపరింటెండెంట్‌ను చేర్చిన తర్వాత, గుంటూరు జనరల్ హాస్పటల్ నర్సింగ్ సూపరింటెండెంట్‌ను ఎందుకు చేర్చలేదు అక్కడున్న నర్సింగ్ సూపరింటెండెంట్‌కు అనుభవం తక్కువా? ఏమిటి ఉద్దేశ్యం? కర్నూలు హాస్పటల్, కాకినాడ హాస్పటల్, కాకతీయహాస్పటల్ ఇవన్నీ డెవలప్ అవుతున్నవి వాటిని గవర్నమెంట్ జనరల్ హాస్పటల్స్‌గా డిక్లేర్ చేసి, మెడికల్ కాలేజెస్‌తో ఎటాచ్ చేసిన హాస్పటల్స్ అవి అక్కడ రోజురోజుకు నర్సెస్ సంఖ్య పెరుగుతున్నది బెడ్స్ సంఖ్య పెరుగుతున్నది

శ్రీ వై శివరామప్రసాద్ — ఆ హాస్పటల్స్‌లోని నర్సింగ్ సూపరింటెండెంట్స్‌నుకూడ కౌన్సిల్‌లో వేయటానికి ఒప్పుకొంటున్నాను వారి సవరణ అంగీకరిస్తున్నాను

Mr Speaker – The question is

"Add the following at the end of sub-clause (1) (i) of Section 3

(i) the Nursing Superintendent, Government General Hospital, Guntur

(j) the Nursing Superintendent, Government General Hospital, Kurnool

(k) the Nursing Superintendent, Government General, Hospital, Kakinada

(l) the Nursing Superintendent, Government General, Hospital, Warangal

(m) the Nursing Superintendent, Government General, Hospital, Tirupathi

The amendment was adopted

Sri Vavilala Gopalakrishnayya – Sir, I beg to move

"Add the following at the end of sub - clause (1) (ii) (a) of section 3 -

'by proportional representation through single transferable vote"

Mr Speaker – Amendment moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – అధ్యక్షా, నా సవరణలో "Two registered medical practitioners, one of whom shall be a woman, elected in the prescribed manner by the Andhra Pradesh Medical Council established under the law relating to the registration of practitioners of modern scientific system of medicine for the time being in force in India" అన్నదానికి 'by proportional representation through single transferable vote' కలపాలని నా సవరణ ఇచ్చాను అప్పుడు వారికి న్యాయం కలుగుతుంది అది ఒప్పుకోవాలని కోరుతున్నాను మనం ఇక్కడ యూనివర్శిటీస్ లోగాని ఇతరంగాగాని ఏవైతే కమిటీలు ఏర్పాటుచేస్తున్నామో, అక్కడ మనం ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతి ఇవ్వటం జరుగుతున్నది. అందువల్ల ఇక్కడ కూడ ఇచ్చినట్లయితే న్యాయంగా ఉంటుంది దానివల్ల యూనిఫార్మిటీకూడ మెయిన్టెయిన్ చేసినవారం అవుతాము ఇందాకటి సవరణ ఒప్పుకొన్నట్లే, యీ సవరణకూడ మంత్రిగారు ఒప్పుకొంటారని ఆశిస్తూ, యాంటిసిపేషన్ లోనే వారికి థ్యాంక్స్ చెప్పుదామని అనుకొంటున్నాను

శ్రీ వై శివరామప్రసాద్ — Indian Medical Council లో యిల్లాంటి bodies అన్నిటిలోకూడ simple majority election యే గాని proportional representation ఎక్కడా జరగడం లేదు పార్టీలు ఉంటే ఒక పార్టీ తక్కువ వస్తుంది ఒక పార్టీ ఎక్కువ వస్తుందనే ఉద్దేశ్యం గాని యిక్కడ పార్టీలు ఎవరూ లేరు ఎవరు popular అయితే వాళ్ళు రావడానికి వీలుగా ఉంటుంది కనుక ఈ సవరణ ఒప్పుకోడానికి వీలు ఉండదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — Universities లో parties లేవు మన అసెంబ్లిలోనే గోపాలరెడ్డిగారి time లో single transferable vote యిచ్చాము సంజీవరెడ్డిగారి time లో three Universities లో constitutions మార్చినప్పుడు అన్నిటికీకూడ single transferable vote యిచ్చాము political bodies లో కాదు యిచ్చినది Education Academic వాటిల్లోకూడ యిస్తున్నాము ఇక్కడకూడ దాదాపు Academic interest, professional interest రెండు ఉన్నాయి వారు రావడానికి వీలు అవుతుందనే అభిప్రాయంతో పెట్టాము

Mr Speaker The question is

"Add the following at the end of sub-clause (1) (ii) (a) of Section 3

"by proportional representation through single transferable vote "

The amendment was negatived

Sri Vavilala Gopalakrishnayya - Sir, I beg to move

Substitute the following for sub-clause (i) (ii) (b) of Section 3 •

"Ten registered nurses, midwives, auxiliary nurse-midwives and health visitors elected by proportional representation through single transferable vote."

Mr Speaker - Amendment moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – వాళ్ళ కమిటీలో మొత్తంగా లెక్కవేస్తే 36 members ఉన్నారు Profession కు సంబంధించి elect చేసుకొనే అవ

కాశం యిద్దరికి మాత్రమే ఉన్నది ఇది న్యాయంకాదు ఈ అంకెను పెంచాలి 10 అని ఉండాలి

శ్రీ వై. శివరామప్రసాద్ — అది ఒప్పుకోడానికి వీలు ఉండదు ఇంత మంది ఒకచోట కలవడం అయితే hospital work వదలిపెట్ట రావలసి ఉంటుంది చాల unwieldy గా ఉంటుంది

Mr Speaker - The question is

"Substitute the following for sub-clause (1) (ii) (b) of Section 3

"ten registered nurses, midwives, auxiliary nurse-midwives and health visitors elected by proportional representation through single transferable vote"

The amendment was negatived

Sri Vavilala Gopalakrishnayya - Sir, I beg to move

"Substitute the following for sub-clause (1) (ii) (b) of section 3

"five registered nurses, midwives, auxiliary nurse-midwives, and health visitors elected by proportional representation through single transferable vote"

Mr Speaker - Amendment moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — 10 మంది ఒప్పుకోము అంటున్నారు అయిదుగురు అయినా ఒప్పుకుంటారేమోనని చెపుతున్నాను అందువల్ల move చేస్తు న్నాను ఆ మాత్రం ప్రాతినిధ్యం లేకపోవడం న్యాయంకాదు

శ్రీ పి సుందరయ్య — మరల మంత్రిగారిని ఉదారంగా ఆలోచించమని కోరుతున్నాను

శ్రీ వై. శివరామప్రసాద్ — అయిదుగురు ఒప్పుకుంటున్నానుగాని proportional representation మాత్రం ఒప్పుకోవడం లేదు

Sri Vavilala Gopalakrishnayya - I beg leave of the House to withdraw the following portion of my amendment No. 4 to clause 6 -

"elected by proportional representation through single transferable vote "

(The portion of the amendment was, by leave of the House, withdrawn)

Mr Speaker - The question is

"Substitute the following for sub-clause (i) (ii) (b) of section 3 -

"five registered nurses, midwives, auxiliary nurse-midwives, and health visitors "

The amendment was adopted

Mr Speaker - The question is

"That clause 6, as amended, do stand part of the Bill "

The motion was adopted

Clause 6, as amended, was added to the Bill

Clauses 7 *to* 16

Mr Speaker - The question is

"That clauses 7 to 16 do stand part of the Bill."

The motion was adopted

Clauses 7 to 16 were added to the Bill "

Clause 1 *and Preamble*

Mr Speaker - The question is

"That Clause 1 and Preamble do stand part of the Bill "

The motion was adopted

Clause 1 and Preamble were added to the Bill

Sri Y Sivarama Prasad – Sir, I beg to move

"That the Andhra Pradesh Nurses and Midwives (Extension and Amendment) Bill, 1963, as reported by the Regional Committee, be read a third time

Mr Speaker – Motion moved

శ్రీ జి బాపనయ్య – Nurses మానవులందరికి సేవచేస్తున్నారు అనే విషయం అందరకు తెలుసు వారు night duty లో గాని day duty లో గాని అనేక సాధక బాధకాలకులోను అవుతున్నారు ఎవరైతే మానవ సేవచేస్తున్నారో వారిని మానవ సమాజంలో ఎందుకోగాని న్యూనతతో చూడడం జరుగుతుంది వారిని తప్పని సరిగా కాపాడవలసిన అవసరం ఉన్నది వారు ఒక చోటనుంచి ఒకచోటకు వెడుతూ ఉంటే అల్లర్లు జరుగుతున్నాయి కేకలువేస్తున్న ఉదంతాలుకూడ ఉన్నాయి రోగులకు ముఖ్యంగా స్త్రీలు nurses గా ఉండి సేవచేస్తూ ఉంటే దానిని మనం కొనియాడి వారికి ఒక status యిచ్చి, వారికి honour యిచ్చి మనం ఎప్పుడూ చూడవలసి ఉన్నది ఆరకంగా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోకపోతే వారు చాల యిక్కట్ల పాలవుతున్నారు Nursesగా ప్రవేశించిన తరువాత పెళ్ళిళ్ళు కానివారు చాలమంది ఉన్నారు వారి తలితండ్రులు ఎంతో ఆందోళన పడుతున్నారు దీనిలోకూడ కొన్ని rules ఉన్నాయి. Service లో చేరిన తరువాత 5 సంవత్సరాలు అయితేగాని పెళ్ళి చేసుకోడానికి వీలులేదని ఒక నిబంధన ఉన్నది అటువంటిది తొలగించి వారు pass అవడంతోనే service లోకివస్తే పెళ్ళి చేసుకోడానికి అవకాశం కలిగించాల్సిన అవసరం ఉన్నది అంతేకాదు పెళ్ళి అయినవారు nurses గా వెళ్ళడానికి వీలులేదు నిబంధనలలోనే వారికి కుటుంబజీవితం లేకుండా చేసే పరిస్థితులు ఉన్నాయి వీటన్నిటిని తగ్గించి వారందరిని ఆదరించాల్సిన అవసరం ఉన్నది వారికి మన సమాజంలో ప్రత్యేకమైన status యివ్వవలసిన అవసరం ఉన్నది. వారికి clothing allowance ఎక్కువ చేయాల్సిన అవసరం ఉన్నది. ఇళ్ళ సదుపాయం ఎక్కువ చేయాల్సిన అవసరం ఉన్నది బిడ్డలు గలవారు అయితే తమ బిడ్డలను చూడలేని పరిస్థితి కూడ కలుగుతున్నది, అందుచేత వారిని గౌరవంగా చూడడం మనం నేర్చుకున్నప్పుడే వారుకూడ ప్రజలచేత గౌరవంగా చూడబడతారని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై శివరామప్రసాద్ – వారు చేసిన సేవనంతా recognise చేస్తాము తప్పకుండా గౌరవంగా చూస్తాము. వారిని అగౌరవం చేయడం ఉండదు.

ఆర్థిక పరిస్థితులను బట్టి జీతాలు మొదలైనవి కూడ వారికి ఏమీ యిబ్బంది లేకుండానే చూస్తాము అని మనవి చేస్తున్నాను

Mr Speaker - The question is

"That the Andhra Pradesh Nurses and Midwives (Extension and Amendment) Bill, 1963, as reported by the Regional Committee be read a third time"

The motion was adopted

THE ANDHRA PRADESH LEPROSY (EXTENSION AND AMENDMENT BILL, 1963 (AS REPORTED BY THE REGIONAL COMMITTEE)

Sri Y Sivarama Prasad - Sir, I beg to move

"That the Andhra Pradesh Leprosy (Extension and Amendment) Bill, 1963 as reported by the Regional Committee be read a Second time"

Mr Speaker - Motion moved

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య - అధ్యక్షా ఈ వ్యాధి దేశంలో చాలా విపరీతంగా వ్యాపిస్తున్నది దీనిని అరికట్టడానికి ప్రయత్నించడం చాలా చర్చించదగిన విషయమే అయితే మన ప్రయత్నమంతా శాసనాలు చేయడంతో అయిపోతున్నట్లు అగుపడుతున్నదికాని, వాటిని ఆచరణలో అమలుజరపడంలో కనబడడంలేదు లెప్రాసి వ్యాధికి సంబంధించిన యీ ఆక్టు యిదివరకు తెలంగాణా ప్రాంతములో నున్నదని, యిప్పుడు దీనిని ఆంధ్రప్రాంతానికి కూడా extend చేస్తున్నామని అంటున్నారు వారి ఉద్దేశ్యం బాగానే ఉన్నదని చెప్పాలి ఈ వ్యాధి వుండి సమాజములో తిరుగుతున్న వారు యీనాడు అనేకమంది వున్నారు ఈ బిల్లు తయారు జేసేప్పుడు సామాన్య జనంలో ఆస్థిలేని వారినే ఎక్కువగా దృష్టిలో పెట్టుకున్నట్లు అగుపడుతున్నది తప్ప ఆస్థివున్నవారిని గూర్చి ఆలోచిస్తున్నట్లు లేదు

(*Sri K Punniah in the Chair*)

ఆస్థివున్నవారిగూర్చి ప్రభుత్వం యోచించక పోవడం విచారకరం లెప్రాసీతో బాధపడుతుండేబీదవారు ఊరిబయట వుండడమో, బజారులో తిరుగుతుండడమో జరుగు

తుందిగాని, వారికి సోషల్ లైఫ్ ఏమివుండదు డబ్బువుండి యీ వ్యాధితో బాధపడుతున్న వారి విషయం అట్లాకాదు వారికి సోషల్ లైఫ్‌తో సంబంధం వుంటున్నది డిన్నర్లు, పార్టీలు మొదలైన వాటికి వెడుతూవుంటారు బీదవారికంటే, వీరు సమాజానికి యీ వ్యాధిని వ్యాపించడం ఎక్కువగా వుంటుంది ఎందుకంటే యిదిచాల కంటేజియస్ డిసీజ్ కాని వీరిని యీ రకంగా తిరగడాన్ని ఆపుజేయడానికి మాత్రం యీ బిల్లు వుద్దేశించడంలేదు ఎంతసేపూ "పాపర్స్, పాపర్స్" అని మాత్రమే అంటున్నారు దీనిని ఆంధ్రప్రదేశాని కంతటికీ అమలు జరుపుతున్నారు కాబట్టి, ధనవంతులు, బీదవారు అని గాకుండా యీ వ్యాధి సోకిన వారందరికే ఒకేవిధంగా యిది వర్తించేట్లుగా చూడవలసిందని మనవి జేస్తున్నాను డబ్బు వున్నవారు నయంచేసుకో గలరుగదా అని ప్రభుత్వం అనుకొనవచ్చును ఈ వ్యాధికి సంబంధించిన ఆ యా institutions లో వీరికి బీదవారితో బాటుగా ఉచితంగా వైద్యసౌకర్యం యివ్వవలసిన అవసరం లేదని నేను అంగీకరిస్తాను కావాలంటే వారినుండి డబ్బు వసూలు చేసుకునే అవకాశం యిందులో కల్పించుకోండి దీనికి సంబంధించి ఒక కమిటీవున్నది దానికూడ extend చేయవలసి వున్నది అయితే ఆ institutions కు చెందిన డాక్టర్ కూడా యిందులో మెంబరుగా వుండడానికి వీల్లేదు నామినేషన్‌లో విధిగా వుండాలనిలేదు కేంద్ర ప్రభుత్వం యీ వ్యాధి విషయమై చాల తీవ్రంగా యోచించి, 4వ ప్రణాళికతో దేశంలో లెప్రసీలేకుండా చేస్తామనే ఒక ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించారు చేసినా, చేయలేకపోయినా ఆత్మవిశ్వాసం అయినా వుండడం మంచిదే ఆ ఆత్మవిశ్వాసాన్ని మనం అమలు జరపాలంటే ఎక్కువ ఏర్పాట్లు చేయాలి అఫీసర్లలో అనేకమంది యీ వ్యాధితో వున్నారు వారిని అరికట్టవలసిన అవసర మున్నది ప్రభుత్వ అధికారులైతే ఊరుకోవడం, ధనవంతులైతే మాట్లాడక పోవడం, బీద వారైతే అరికట్టడానికి ప్రయత్నించడం న్యాయమైన విధానం కాదు ధనవంతుల వల్లనే సమాజంలో తీవ్రంగా వ్యాపించడానికి ఎక్కువ అవకాశం వుంటుంది నేను యింతకుముందు చెప్పినట్లు సోషల్ లైఫ్‌తో వారికి ఎక్కువ కాంటాక్టు వుంటుంది కనుక బీదవారికంటే వీరే ఎక్కువ ప్రమాదకరం అని మనవి చేస్తున్నాను ఈ హెచ్చరికను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం యీ ఆక్టును ఆమలు జరపడానికి ప్రయత్నిస్తుందని ఆశిస్తున్నాను

శ్రీ జె మల్లారెడ్డి — అధ్యక్షా, లెప్రసీ వ్యాధి నరికట్టడానికి తెస్తున్న యీ బిల్లును exterd చేయడమేకాక, amend చేయడంకూడా జరుగుతున్నది పట్టణములలో నివసించే వారిని మాత్రమే దృష్టిలో పెట్టుకున్నట్లు యీ ప్రొవిజన్స్ చూస్తే తెలుస్తుంది పట్టణాలలో వుండేవారికి దీనివలన కొంత వుపయోగం జరుగవచ్చునని అనుకుంటున్నాను పట్టణాలతో సంబంధం లేకుండా, పల్లెటూళ్ళలో యీ వ్యాధితో

బాధపడుతున్న వారిసంగతేమిటి? ప్రభుత్వానికిగాని, ఆసుపత్రులకుగాని దీనికి సంబంధించి information వచ్చే పద్ధతికూడా యిందులో ఏమీ లేదు అయితే, ఈ సందర్భంలో నేనొక విషయాన్ని తెలియజేయాలి మొన్న ఒక ప్రశ్నకు సమాధానంగా మన గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు నాకు తెలియని, యీ house లో చాలమందికి తెలియని ఒక విషయాన్ని చెప్పారు వారు ఎన్ని విషయాలలో నేర్పరో, అని నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది ఆ విషయమేమంటే భార్యా భర్తలకు కుష్టువ్యాధి వుండినట్లయితే వారి సంపర్కము వలన కలిగే పిల్లలకుమాత్రం ఆ వ్యాధితో పుట్టరని వారు చెప్పారు నాకు యీ విషయం తెలియదు తరువాత నేను experts అయిన డాక్టర్స్‌ను అడిగితే వారు 'Your Chief Minister is cent per cent correct' అన్నారు అప్పుడు నాకు ఎంతో సంతోషం కలిగింది వారి అనుభవమునకు ఆశ్చర్యం కలిగింది అయితే పల్లెటూళ్ళలో దీనిని నివారించడ మెలా ? ఆ తల్లిదండ్రులకు దూరంగా ఆ పిల్లల నుంచడ మెలా ? వారు బీదవారైతే ఆ బిడ్డల సంరక్షణ నిమిత్తం ఏమైనా డబ్బు కేటాయించాలా, అసలు information సంపాదించడం ఎట్లా, ఆ పంచాయితీ సమితి అధ్యక్షుడికి తెలుపుకోవాలా, లేక గ్రామ వతందారుకు తెలుపుకోవాలా, ఈ విషయాలను పరిష్కరించకపోతే యీ యాక్టు నిరుపయోగం అవుతుంది ఇది చాలా భయంకరమైన వ్యాధి అని మన ముఖ్యమంత్రి గారికి, వైద్యశాఖా మంత్రిగారికి తెలును ఈ చట్టాన్ని మొత్తం రాష్ట్రానికంతటికీ అమలు జరుపబోతున్నారు కాబట్టి, పల్లెటూళ్లలో యీ వ్యాధితో బాధపడే బీదవారి విషయాన్ని కూడా శ్రద్ధగా ఆలోచించవలసినదిగా కోరుతున్నాను అందుకు అవసరమైతే ప్రత్యేకంగా నిబంధనావళి తయారుచేయవలసినదిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ ధర్మభిక్షం (నల్గొండ) అధ్యక్షా, లెప్రొసీకి సంబంధించి యిదివరకు చాలాసార్లు యీ సభలో మనం చర్చించడం జరిగింది వరంగల్లు జిల్లాలో, నల్గొండ జిల్లాలో యీ వ్యాధి ఏవిధంగా వ్యాప్తిచెందుతున్నదో నేను అనేకసార్లు చెప్పాను ఈ నాడు యిది గ్రామాలలో ఒక "కామన్ డిసీజ్" గా తయారయినది ఏ వూరిలో చూసినా కనీసం ఒకరిద్దరయినా యీవ్యాధి గ్రస్థులు కనబడుతున్నారు సూర్యాపేట తాలూకాలో కాకరవాయి, మానుకోట ప్రాంతములనుండి నాగార్జున సాగర్‌కు ఆనుకొని, పెదవూరు వరకు యీ వ్యాధి ఒక బెల్టువలె వ్యాపించినది ఇందుకు తగు చర్యలు తీసుకొనవలసిందిగా గత వైద్య శాఖామంత్రిగారిని కోరటం, యిక్కడ చర్చించడం కూడా జరిగినది డైరెక్టర్స్ సమావేశంలో కూడా చర్చించడం జరిగింది దీనికి సంబంధించి కేంద్రప్రభుత్వమునుండి కొన్ని ఫండ్స్ రాబోతున్నవని, ఆఫండ్స్, రాష్ట్రి

ప్రభుత్వములోని ఫండ్సు కలిపి ఒకప్రత్యేకమైన ఏర్పాటు చేయబడుతున్నట్లుగా చెప్పారు ఈసందర్భములో నేను ఒక ముఖ్య విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుక రావలనను కుంటున్నాను వీరికి మందులిచ్చే నిమిత్తం ఒకటి, రెండుసెంటర్సు ఏర్పాటు చేస్తున్నారు కాని వీరు అతి బీదవారు కావడంచేత, ప్రక్కనున్న గ్రామాలకు అడుక్కు తినడానికి వెడుతున్నారు అందువలన వారు సమయానికి మందు తీసు కొనడానకి రాలేక పోతున్నారు కనుక ప్రభుత్వం యీ రోగులకు భోజనవసతి, బట్టలు, వుండటానికి వసతులు ఏర్పాటు చేయాలి కావాలనుకుంటే, వారినుండి ఏమైనా చేతి పనులు తీసుకోనడం ద్వారా వారిని ప్రోత్సాహపరిచి మందులు యివ్వడం ద్వారా కొంత పరిస్థితి మెరుగవుతుంది ఇటువంటి స్కీమ్సు కొన్ని చోట్ల అమలు జరుగుతున్నట్లు పత్రికలలో చూస్తున్నాం కాని, మనప్రభుత్వం దీనికొకస్వరూపం యివ్వడంలేదు అందువల్ల యీ విజ్ఞప్తిని చేస్తున్నాను అసలు మన రాష్ట్రంలో యీ వ్యాధి ఏరకంగా వుంది, ఎంతమందిని చుట్టు ముట్టినది, అందుకు మనం తీసుకున్న చర్యలేమిటి అనే information అందజేయాలి ఇది చాలాభయంకరమైన వ్యాధి కుటుంబములో ఒకరికి వస్తే వంశ పారంపర్యంగా ప్రాకేవ్యాధి దీనిని గూర్చి చాలా జాగ్రత్తగా పరిశీలించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ జి సి వెంకన్న — అధ్యక్షా ఈ లెప్రాసీ వ్యాధి దేశం మొత్తం మీద మాస్తే మద్రాసు రాష్ట్రంలో ఎక్కువగా వున్నట్లు తెలుస్తుంది ఆ తరువాత, రెండవ స్థానం ఆంధ్రకు వస్తుందని యివ్వాళ పేపర్లో కేంద్ర ప్రభుత్వపు అడ్వయిజర్ ఒకాయన చెప్పారు ప్రభుత్వం ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు కన బడడం లేదు యునిసెఫ్ సంస్థ కొంతవరకు పనిచేస్తున్నది మందులు సప్లయి చేస్తు న్నారు కాని రోగులు వాటిని సక్రమంగా వాడలేకపోతున్నారు, ఈ నాడు దేశం మొత్తంగా పంచాయితిసమితులుఏర్పడ్డాయి బ్లాకులు ఏర్పడ్డాయి ఇక్కడ మెటర్నిటీ అసిస్టెంట్సు, శానిటరీ యినస్పెక్టర్సుమొదలైన వారున్నారు రోగులు సక్రమంగా ప్రతిరోజు మందు తీసుకుంటున్నారా, లేదా అని చూసే బాధ్యత యీ హెల్తు యిన స్పెక్టర్సుకు, వారికి అప్పగిస్తే బాగుంటుంది రాష్ట్రం మొత్తంమీద ఎంతమందికి యీ వ్యాధి సోకినదని సర్వే జరపడానికి హెల్తు సెంటర్ లో ఒక డాక్టర్ వుంటున్నాడు

హెల్తు సెంటరు డాక్టరును సర్వే చేయమంటే పంచాయతీ సమితులలో ఎంత మందికి వచ్చిందో, ఎంతమంది suffer అవుతున్నారో తెలుస్తుంది ఈ డిసీజెస్ లో

కొన్ని రకాలున్నాయి సీరియస్ కేసులు—నికోడెరం-వంటివి రెండుమూడు రోజులు రెగ్యులర్ కాంటాక్ట్ వచ్చిందంటే ఇమ్మిడియెట్ గా యింకొకటి వస్తుంది లొకాదరం వంటివి కొన్ని నెలలపాటు కాంటాక్ట్ వున్నప్పుడుకాని రావు సీరియస్ కేసెస్ అయినా ఇన్వెస్టిగేట్ చేసి, లెక్కలుతీసి తిరుపతిలో ట్రీట్ మెంటు చేస్తున్నచోటుకు పంపించడానికి ప్రయత్నం చేస్తే యీ రోగాలను అరికట్టడానికి వీలుంటుంది ప్రతి సంవత్సరం, ఆరు నెలలకు రాష్ట్రంలో పంచాయతీ సమితుల హెల్తు సెంటరు డాక్టరు చేత సర్వే చేయించి తగిన ప్రణాళిక వేసి వారికి ట్రీట్ మెంటు యిచ్చినట్లయితే ఆంధ్ర రాష్ట్రంలో యీ వ్యాధిని తగ్గించారనే పేరు వస్తుందని ఆశిస్తున్నాను

శ్రీ ఎ సర్వేశ్వరరావు — అధ్యక్షా, కుష్ఠువ్యాధికి సంబంధించి నంతవరకు ఆంధ్రరాష్ట్రంకూడ ఏమీ వెనుకబడకుండా గణనీయమైన స్థానానికి వస్తున్నది ఈ రోగులబాధ పట్టణాలలో ఎక్కువగా కనుపిస్తున్నది అందరుకూడ కుష్ఠురోగులను ద్వేశించడం, దూరంగావుండడం వల్ల యీ సమాజంమీద ఒక విధంగా పగతీర్చుకోవాలన్నట్లుగా, వీరితో కలసి మెలసి వుండాలనే మనస్తత్వంవారికి వుండడంవల్ల, జన సంఖ్య ఎక్కువగా గల ప్రదేశాలలో తిరుగుతూ ప్రజల మీదమీదకు రావడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు అసెంబ్లీ సమావేశాలలో చర్చించడం జరిగింది పట్టణాలలో జనబాహుళ్యం వున్నచోట కుష్ఠురోగులు పెద్దెత్తున రోడ్డుకు అడ్డంగారావడం, ఒక కార్డన్ మాదిరిగా వేయడం, అడుక్కొనేవాళ్లు మీదమీదకు రావడం—ఇటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి చట్టాలలో మార్పులు తెచ్చినంత మాత్రాన సాగక పోవచ్చుగాని మునిసిపాలిటీలను కొంత కంట్రిబ్యూట్ చేయమని ఇతరసంస్థలు కంట్రిబ్యూట్ చేసినా తీసుకొని, ప్రభుత్వంకూడా ప్రత్యేకంగా కొంత కంట్రిబ్యూట్ చేసి వారిని ఐసొలేట్ చేసి, పోషణకుకూడ ఏర్పాటులు చేసినట్లయితే వారు బజార్లలో విహరించి యీ ప్రమాదం యితరులకు వ్యాపింపచేయకుండా అవకాశం ఏర్పడుతుంది కుష్ఠురోగుల మనస్తత్వం ఆ భీభత్సం తెలియాలంటే రక్తకన్నీరు నాటకం చూడాలి. మంత్రిగారు ఇంతవరకు చూడలేదేమో. ఈసారైనా వారుచూస్తే— ఆ పిక్చరు వారి మనసులో చిత్రించబడుతుంది ఆపైన తగుచర్య తీసుకోడానికి పూనుకుంటారని ఆసిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

श्री रामचन्द्रराव देशपाण्डे, (नारायण खण्ड) :- अध्यक्षा महोदय ! आज जो विधेयक सभा के सामने है मुझे उसके नाम से जरा सन्देह हो रहा है। इसका नाम है आन्ध्रप्रदेश लिप्रसी एक्स्टेन्शन बिल। मुझे जो सन्देह है वह यह है कि कहीं इस विधेयक द्वारा इस व्याधि का एक्स्टेन्शन या विस्तार आन्ध्र एरिया में न हो जाये। क्योंकि यह हमारे सामने तेलगाने में जो चीज है उसको आन्ध्र मे लागू करने की योजना है और यह तेलगाने का १९५३ का कानून है जिसको आज दस वर्ष के बाद आन्ध्र में लागू किया जा रहा है। हम देखते हैं कि यहाँ दस साल से यह कानून होने के बाद भी आज लिप्रसी की क्या हालत है? केवल भिखारी वर्ग में नही, बल्कि हम देखते हैं कि ऐसे लोग जन-सपर्क में आते हैं, केवल खानगी वर्ग ही में ऐसे लोग नही बल्कि सरकारी कर्मचारियों में ऐसे लोग पाये जाते हैं। कुछ ऐसे डाक्टर्स भी हैं जो सरकारी नौकर ही नहीं बल्कि वे खानगी दवाखाने भी चलाते हैं। इस प्रकार उनका संपर्क अधिक से अधिक होकर इस व्याधि का भी विस्तार होने की सभावनहै। अभी श्री वाविलाला गोपाल कृष्णय्या जी ने भी इस सबंध में कहा कि इस विधेयक में धनवानों को इस व्याधि से रोकने की कोई योजना नहीं की गयी है। केवल प्रापर पेशेटस के लिए इस बिल में योजना रखी गयी है। इस एक्ट के सेक्शन ९ को पढे तो मालूम होगा कि

Section 9 "The Government may by notification in the Jarida, order that no leprosy patient shall within any area specified under Section 3 "

इस में ए, बी, सी, डी हैं; डी में बतलाया गया है कि:

"exercise any trade or calling which may by such notification be prohibited to leprosy patients"

इस सेक्शन पर कोई अमल नहीं हो रहा है। इस विधेयक का उस समय तक कोई लाभ नहीं होगा जब तक कि ऐसे रूल्स न बनाये जायें या कोई ऐसी मशीनरी न बनायी जाये जिससे विशेषतः इस व्याधि-ग्रस्त लोगों को सर्विस में आने या जन-सपर्क में आनेवाले किसी कारोबार को चलाने से न रोका जाये ताकि वे इस प्रकार इस व्याधि को और फैलाने का कारण न बनें और उस समय तक इस एक्ट का आन्ध्र में भी विस्तार करने के कोई लाभ न होगा।

इसके साथ साथ में यह भी कहूँगा कि सिटी ही मे नहीं, तालुकों में भी इस व्याधि का काफी विस्तार हो गया है। इसकी रोक-थाम के लिए तालुकों में भी जो 'मेडिकल आफीसर्स' हैं उनके पास भी इस व्याधि की रोक केलिए जरूरी औषधि रखी जानी चाहिए। यदि ऐसा हो तो यह रोग आन्ध्र में ही नहीं, बल्कि तेलंगाना मे भी बढ़ता जायेगा जहाँ कि यह एक्ट पहले से लागू है और इस प्रकार इस व्याधि को रोकना आगे चलकर असभव हो जायेगा।

శ్రీ ఎన్ సత్యనారాయణరావు (రామచంద్రపురం) అధ్యక్షా, లెప్రసీ వ్యాధి క్యూరబుల్ డిసీజ్ అని యీ మధ్య గొప్ప మెడికల్ పీపుల్ అంతా చెబుతున్నారు That is the latest verdict of all scientists and medical people ఇదిచాలాసంతోషకరమైనవిషయం దానికితోడు Prevention is better than cure ఆ పద్ధతులు అవలంబిస్తే యీ వ్యాధి తప్పకుండా నిర్మూలన చేయకలుతాగుమని నా అభిప్రాయం మన ప్రభుత్వం శ్రద్ధతీసుకుంటే తప్పకుండా తొందరగానే ఇరాడికేట్ చేయగలుగుతుంది మొట్టమొదట కంటేజియస్, నాన్ కంటేజియస్ డిసీజ్ అని బ్రాడ్‌గా రెండువిధాలుగా చూడవచ్చు నాన్ కంటేజియస్ "స్టేజిలో" వున్నప్పుడు దానిని notifiable డిసీజ్‌గా ప్రభుత్వంవారు పరిగణిస్తే బాగుంటుంది ఆ వ్యాధి ఎవరికైనా వచ్చిందని తెలియగానే — నాన్-కంటేజియస్ స్టేజిలో వున్నప్పుడు క్యూర్ చేయటం చాలా సుళభం కంటేజియస్ "స్టేజిలో" కూడ కొంచెం డిఫికల్ట్ అయినప్పటికీ తప్పకుండా క్యూర్ అవుతుంది కాని ఇతరులకు వ్యాపించే పరిస్థితి వస్తుంది అందుచేత నోటిఫై చేయాలని నా వుద్దేశం

హాస్పిటల్సులోకూడ కంటేజియస్ వార్డ్స్, నాన్-కంటేజియస్ వార్డ్స్ అని సెపరేట్‌గా బెడ్స్‌గాని బిల్డింగ్స్‌గాని వేసి ట్రీట్ చేసినట్లయితే బాగుంటుంది చంటి పిల్లలకు యీవ్యాధి పెద్దవారికంటె తొందరగా సోకుతుంది Children are more susceptible to this disease than elderly people అందుచేత ఇట్టిరోగులకు బిడ్డలువుంటే — భాగ్యవంతుల బిడ్డలైనా, బీదవారైనా — వారిని segregate చేసి వయస్సు వచ్చేవరకు తలి దండ్రులతో కలిసే అవకాశం లేకుండా చేయాలి వారికి separate asylum కల్పిస్తే బాగుంటుందని నా అభిప్రాయం

శ్రీ వై శివరామప్రసాదు — అధ్యక్షా, లెప్రసీ కొంతవరకు అక్కడక్కడ పెరుగుతున్న మాట నిజమే కొన్ని లక్షలమంది ఆంధ్రప్రదేశ్‌లో వున్నారు అందుకు తగిన చర్య సాధ్యమైనంత వరకు తీసుకొంటున్నామని మనవి చేస్తున్నాను.

Temporary Chairman — The question is

"That the Andhra Pradesh Leprosy (Extension and Amendment) Bill, 1963 (as reported by the Regional Committee) be read a second time "

The motion was adopted

Clause 2 to 6

Temporary Chairman — The question is

"That Clauses 2 to 6 do stand part of the Bill "

The motion was adopted

Clauses 2 to 6 were added to the Bill

(*Section 5 of the Principal Act*)

Sri Vavilala Gopalakrishnaiah – Sir, I beg to move

"For section 5 of the Principal Act, substitute the following

'The Government shall constitute for every leprosy institution appointed under section 3, a Board consisting of not less than five members of whom at least one shall be a medical officer of the Government, member of the Legislative Assembly cf the Constituency and President of the Panchayat Samithi and the medical Officer in charge of that Institution and one more non-official "

Temporary Chairman — Amendment moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – అధ్యక్షా, Original సెక్షన్‌లో వున్నది ఏమిటంటే—

"The Government by notification shall constitute for every leprosy institution appointed under section 3 a Board consisting of not less than 3 members of whom at least one shall be a medical officer of the Government and two shall be non-officials "

ఇందులో institution కు చెందిన వారిని కమిటీలో వేయడానికిలేదు Head of the institute కు కూడా membership లేకుండా పోతుంది. ఇద్దరు నాన్ అఫీషియల్సుకు స్థానం ఉందికదా, అందులో వేయవచ్చునంటే – నాన్ అఫీషియల్సుకు ఇచ్చిన స్థానంలో Head of the institute ను వేయడం న్యాయంకాదు అది గవర్నమెంటు సంస్థ కాకపోవచ్చును ఆంధ్రప్రదేశ్ కు దానిని అనువర్తించేటప్పుడు అక్కడవుండే పరిస్థితులను అర్థం చేసుకోవాలి Helping hand ఇవ్వడానికి అక్కడి శాసన సభ్యుడు, పంచాయతీ సమితికి చెందిన వాళ్లువుంటే బాగుంటుంది నేను చెప్పేదానికి ఇందులోవుండే దానికి తేడా ఏమిటంటే– ఇది వరకున్న ముగ్గురిలో ఒక మెడికల్ ఆఫీసర్ కావాలంటే ఉంటాడు అతడు నేను చెప్పిన విధంగానైనా ఉంటాడు. అక్కడ వుండే Head of the institution ను నాన్ అఫీషియల్సులో వేస్తామన వచ్చును దానిని specific గా ఉంచాలి మరొక్క నాన్ అఫీషియలు నేను చెప్పిన దానిలోకూడా ఉంటాడు అదనంగా వచ్చేవారు అక్కడి శాసన సభ్యుడు, పంచాయతీ సమితి ప్రసిడెంటు. వారంటే కొంత local interest తీసుకోవడానికి వీలుంటుంది. నా సవరణను ఒప్పుకోవాలని కోరుతున్నాను

శ్రీ వై. శివరామప్రసాద్ — అధ్యక్షా, సెక్షన్ 5 లో not less than three అని వున్నది అవసరమయితే వారు చెప్పినట్లుగా చేయడానికి గవర్న మెంటుకు power ఉన్నది ఈ సవరణను మేము ఒప్పుకోవడం లేదు

Temporary Chairman — The question is

"For section 5 of the Principal Act, substitute the following

'The Government shall constitute for every leprosy institution appointed under section 3, a Board consisting of not less than five members of whom at least one shall be a medical officer of the Government, member of the Legislative Assembly of the Constituency and President of the Panchayat Samithi and the Medical officer-in-charge of that Institution and one more non-official "

The amendment was negatived

A Poll was demanded and the House divided thus

(Ayes 33, Noes 57 Neutrals Nil)

The amendment was negatived

(*Section 8 of the Principal Act*)

Sri Vavilala Gopalakrishnayya Sir, I beg to move

"In sub-section (2) of Section 8 of the Principal Act delete the words "he is not a pauper leprosy patient "

Temporary Chairman Amendment moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, ఇందులో pauper leprosy Patient అనేది తీసివేయాలని నా సవరణ బీదవాడైనా ధనికుడైనా ఇది అతని స్వంత వ్యవహారం కాదు కమ్యూనిటీకి చెందిన విషయం ఎవరైన నిర్బంధంగా హాస్పిటలుకు తీసుకు వెళ్లేఏర్పాటు అవసరం ధనికుడు, పేద అనే బేదం ఇందులో ఏమీ అవసరం లేదు నాసవరణను అంగీకరించాలని కోరుతున్నాను

శ్రీ వై. శివరామప్రసాద్ — ఒప్పుకోవడంలేదు

Temporary Chairman The question is ·

"In sub-section (2) of Section 8 of the Principal Act, delete the words "he is not a pauper leprosy patient."

The amendment was negatived

(The amendments to secs 15 and 19 of the Principal Act, standing in the name of Sri Vavilala Gopalakrishnayya were not moved)

Temporary Chairman — The question is

"That clauses 7 to 12 and Clause 1 and Preamble do stand part of the Bill."

The motion was adopted and Clauses 7 to 12 and Clause 1 and Preamble were added to the Bill

Sri Y Sivarama Prasad Sir, I beg to move.

"That the Andhra Pradesh Leprosy (Extension and Amendment) Bill, 1963 as reported by the Regional Committee be read a third time"

శ్రీ పి. సుందరయ్య — అధ్యక్షా, మంత్రిగారు సవరణను అంగీకరించివుంటే బాగుండేది స్థానిక యమ్ యల్ ఎ. స్థానిక పంచాయతీ సమితి అధ్యక్షులు ఆ బోర్డులో సభ్యులుగా వుండాలని వారు కోరారు Nomination చేసే అధికారము ప్రభుత్వానికివుంది కాబట్టి అవసరమయితే చేసుకోవచ్చునని మంత్రిగారు సమాధానము చెప్పారు అవసరమయితే అని కాకుండా లెప్రసీ ఆసుపత్రి వున్నచోట వీరిని కూడ nominate చేసుకొనే అవకాశము ఈ బిల్లులో కాకపోయినా rules లో అయినా కలుగ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్ — అవసరమయితే తప్పకుండా జ్ఞాపకము వుంచుకొని చేస్తాము.

Temporary Chairman — The question is :

That the Andhra Pradesh Leprosy (Extension and Amendment) Bill, 1963, be read a third time

The motion was adopted.

The House now stands adjourned to 8-30 A M. on 19th November, 1963.

The House then adjourned till Half Past Eight of the clock on Tuesday, the 19th November, 1963